షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 2 సంచిక : 5 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 10 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE :5 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 7 Novmbar 2024 PAGES : 8 PRICE : 5/-

## కాంగ్రెస్ పార్టీ అంతా అవినీతి మయం

- కాంగ్రెస్ రాష్ట్రాలు పార్టీ 'షాహి పరివార్'కు ఏటిఎం
- ఎన్నికల్లో విజయానికి ఆ పార్టీ భారీగా అవినీతికి పాల్పడుతుంది
- మహారాష్ట్రను కాంగ్రెస్ ఎటిఎంను కానివ్వం
- అకోలాలో ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ



## పాక్‌లోని క్వెట్టా రైల్వే స్టేషన్‌లో బాంబు పేలుడు



- 20 మంది మృతి
- బలూచిస్థాన్ రాజధాని క్వెట్టాలో ఆత్మాహుతి దాడి!
- తీవ్రంగా గాయపడిన మరో 30 మంది
- పేలుడు సమయంలో ప్లాట్‌ఫాంపై 100 మంది ప్రయాణికులు
- గాయపడిన వారిలో మరికొందరి పరిస్థితి విషమం



## అగ్రరాజ్యాల సరసన భారత్ ఉండాలి

- దేశాల కంటే వేగంగా అభివృద్ధి భారతదేశ చెందుతోంది
- రష్యా అన్ని రంగాల్లో భారత్‌తో సంబంధాలను పటిష్టం చేసుకుంటోంది
- ఇరు దేశాల మధ్య సంబంధాలపై ఒకరికొకరు లోతైన బంధం ఉంది
- 1.5 బిలియన్ల జనాభాతో, ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ భారత్
- ప్రాచీన సంస్కృతి, భవిష్యత్తు అభివృద్ధికి అపారమైన సామర్థ్యం
- రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్

# బీ కేర్ ఫుల్

## మా ట్రీట్మెంట్ వేరేలా ఉంటుంది



- నల్లమల అడవుల్లో సీ ప్లేన్ లో ప్రయాణం చేయడం ఒక కొత్త అనుభూతి కలిగిందన్నారు.
- 95 సీఎం అంటే ఏంటో ఇంకా కొంతమందికి అర్థంకావడంలేదు!
- ట్రెక్కింగ్‌కు ధ్యాన కేంద్రాలకు అనుకూలంగా ఉంది
- సీ–ప్లేన్ ప్రయాణం సరికొత్త అనుభూతి
- పర్యాటక రంగంలో విప్లవాత్మక మార్పులు
- రాబోయే రోజుల్లో యువత స్మార్ట్ వర్క్‌కు ప్రాధాన్యమివ్వాలి
- రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక విధానంతో కృషి

**నంద్యాల**

శ్రీశైలంలో సీ ప్లేన్ వినూత్న కార్యక్రమంకు ముఖ్యమంత్రి చంద్ర బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీ ప్లేన్ ద్వారా విజయవాడ కనకదుర్గమ్మ.. శ్రీశైలం పరమ శివుడు ఆలయం కనెక్ట్ చేయడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. శ్రీశైలానికి రోజుకు 25 వేల మంది వస్తారని, వీకెండ్ లో 70 వేలు, పండుగలకు లక్ష ఇరవై వేల మంది వస్తారని తెలిపారు. నల్లమల ఫారెస్ట్ లో పెద్ద పులులు, చిరుత పులులు.. అనేక పక్షి జాతులు ఉన్నాయని.. తుమ్మల బైలులో జంగిల్ సఫారి చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. నల్లమల అడవుల్లో సీ ప్లేన్ లో ప్రయాణం చేయడం - మిగతా3లో



## ఏపీలో డైవర్షన్ పాలిటిక్స్

- గుడివాడ అమర్నాథ్ సంచలన ఆరోపణలు
- వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిపై వ్యతిరేకంగా పెడుతున్న అసభ్యకర, వ్యంగ్య పోస్టులపై ఏపీ డీజీపీకి ఫిర్యాదు చేశాం
- రాష్ట్ర ప్రభుత్వం శాంతిభద్రతల విషయంలో విఫలమైంది
- నిజంగా వైసీపీ కార్యకర్త తప్పుడు పోస్టులు పెడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం

**విశాఖపట్నం**

ఏపీలో కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిపై వ్యతిరేకంగా పెడుతున్న అసభ్యకర, వ్యంగ్య పోస్టులపై ఏపీ డీజీపీకి ఫిర్యాదు చేశామని - మిగతా3లో

## అమరావతిలో సీప్లేన్ డెమో మనందరికీ గర్వకారణం



- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు
- దేశంలో సీప్లేన్ రంగానికి చాలా పొటెన్షియల్ ఉందన్న మంత్రి
- చంద్రబాబు ఆశీర్వాదంతో సీప్లేన్ రీలాంచ్ జరుగుతోందని వ్యాఖ్య
- డ్రోన్ల నుంచి సీప్లేన్ దాకా ఎన్నో అద్భుత కార్యక్రమాలకు వేదికగా పున్నమి ఘాట్

**అమరావతి**

దేశంలో సీప్లేన్ రీలాంచ్ కు అమరావతి వేదిక కావడం మనందరికీ గర్వకారణమని పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. గుజరాత్ లో జరిగిన తొలి ప్రయత్నంలో పలు ఆటంకాలు ఎదురవడంతో ఈ ప్రాజెక్ట్ కొంత వెనుకబడిందని చెప్పారు. వాటర్ ఎయిరోడ్రోమ్ ల విషయంలో - మిగతా3లో



## పితృస్వామ్యమే అడ్డుపడితే ఇందిరాగాంధీ ప్రధాని ఎలా కాగలిగారు?

2

- నిర్మలా సీతారామన్
- పితృస్వామ్యం అనేది వామపక్షాలు కనిపెట్టిన భావన అన్న కేంద్రమంత్రి
- అద్భుతమైన పడికట్టు పదాలకు మోసపోవద్దని సూచన
- పితృస్వామ్యం మీ కలలను సాధించకుండా నిలువరించలేదని వ్యాఖ్య

# పదవుల పండగ!

- జనసేన, బీజేపీకి మొండి చెయ్యి!
- ఆ రెండు పార్టీ నేతల గరం గరం
- రెండో విడత నామినేటెడ్ పదవుల్లో ఆశించిన మేరకు ఆ పార్టీలకు దక్కని పదవులు
- టీడీపీకి 49, బీజేపీకి 3, జనసేనకు 10
- చాగంటికి, షరీఫ్ కు కేబినెట్ హోదా
- అనంతపురం నుంచి వరుణ్‌కు దక్కిన పదవి



**అమరావతి**

కూటమి ప్రభుత్వంలో శనివారం విడుదల చేసిన రెండో విడత నామినేటెడ్ పదవుల్లో బీజేపీ, జనసేన పార్టీలకు ఈ సారి కూడా మొండి చెయ్యే మిగిలింది. దీంతో ఆయా పార్టీలకు చెందిన కార్యకర్తలు గరం గరంగా ఉన్నారు. 63 మందికి నామినేటెడ్ పదవులు ఇవ్వగా ఇందులో టీడీపీకి చెందిన 49, బీజేపీకి 3, జనసేనకు చెందిన 10 మందికి అవకాశం దక్కింది. ఏ పార్టీతో సంబంధం లేని చాగంటి కోటేశ్వర్ రావు కు క్యాబినెట్ హోదా కల్పిస్తూ - మిగతా3లో

## నేడు ఒక అద్భుతం ఆవిష్కృతమైంది



- మంత్రి కందుల దుర్గేశ్
- విజయవాడ నుంచి శ్రీశైలంకు సీప్లేన్ సర్వీస్
- విజయవాడలో డెమో లాంచ్ చేసిన చంద్రబాబు, రామ్మోహన్ నాయుడు
- ఇదొక వినూత్న కార్యక్రమం అంటూ టూరిజం మంత్రి దుర్గేశ్ వ్యాఖ్యలు

# రాష్ట్రానికి పెనుముప్పుగా డ్రగ్స్

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంచలన ట్వీట్!
- డ్రగ్స్ విషయమై 'ఎక్స్' వేదికగా స్పందించిన పవన్
- గత ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్‌కు అడ్డాగా మార్చిందని ఆరోపణ
- ఇదే ఇప్పుడు రాష్ట్రానికి పెనుముప్పుగా పరిణమించిందంటూ ట్వీట్
- కేంద్ర హోంశాఖ స్పందించి డ్రగ్ మాఫియాపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

**అమరావతి**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాదకద్రవ్యాల విషయమై 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్‌కు అడ్డాగా మార్చిందని ఆరోపించారు. ఇదే ఇప్పుడు రాష్ట్రానికి పెనుముప్పుగా పరిణమించిందని ట్వీట్ చేశారు. కేంద్ర హోంశాఖ స్పందించి డ్రగ్ మాఫియాపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. "రాష్ట్రంలో డ్రగ్స్ పెనుముప్పుగా మారింది. మునుపటి అవినీతి, నేర పాలన నుండి సంక్రమించిన మరొక వారసత్వ సమస్య. రాష్ట్రంలో - మిగతా3లో



# బీ కేర్ ఫుల్

-మొదటిపేజీ తరువాయి

ఒక కొత్త అనుభూతి కలిగిందన్నారు. శ్రీశైలం సమీపంలోని అక్కమహాదేవి గుహలు.. ట్రెక్కింగ్ కు ధ్యాన కేంద్రాలకు అనుకూలంగా ఉందన్నారు. తిరుపతి, శ్రీశైలం ప్రశాంతమైన ప్రదేశాలన్నారు. శ్రీశైలంలో రథోత్సవానికి ఇబ్బందులు లేకుండా రోడ్ల విస్తరణ...రింగ్ రోడ్డు నిర్మాణం చేశామన్నారు. కమిటీ వేసి మాస్టర్ ప్లాన్ లో భాగంగా శ్రీశైలంను దివ్య క్షేత్రం పర్యాటక కేంద్రంగా ఏర్పాటుకు శ్రీకారం చుడతామన్నారు.

రాష్ట్రాన్ని ప్రమోట్ చేయడానికి, రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలు పెంచడానికి, ఉపాధి, ఉద్యోగావకాశాలు సృష్టించడానికి అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలనూ ఉపయోగించుకోవాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అభివృద్ధి జరగాలి.. సంపద సృష్టి జరగాలి.. అప్పుడే ఆదాయం పెరుగుతుంది. ఆదాయం పెరిగితే ఆ ఆదాయాన్ని పేదరిక నిర్మూలన కోసం సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టేందుకు అవకాశముంటుంది. అసలు సంపదే లేకుంటే అప్పులు చేసి అరకొర సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తే అది శాశ్వతం కాదు. ఇదే మాట అప్పుడూ చెప్పాను. ఇప్పుడూ అదే చెబుతున్నాను. నేటి ఆధునిక టెక్నాలజీని పూర్తిగా వినియోగించుకొని జీరో పావర్టీకి కృషిచేసి.. పేదలను కూడా పైకి తీసుకురావొచ్చు. ఒక ప్రభుత్వ విధానం వల్ల ప్రస్తుత తరాలతో పాటు భావితరాల భవిష్యత్తును మార్చేందుకు అవకాశముంటుంది. 25 ఏళ్ల ముందే నేను ఐటీని ప్రమోట్ చేశాను. దీనివల్ల అమెరికాలో అత్యధిక తలసరి ఆదాయం భారతీయులకొస్తోంది.

సీ-ప్లేన్‌తో ఎక్కడికక్కడ రవాణా సదుపాయాలు..

ప్రధాని నరేంద్ర మోదీగారుకూడా సీ-ప్లేన్ అభివృద్ధికి ముందుకొచ్చారని ముఖ్యమంత్రి వెల్లడించారు. నేనూ ప్రయత్నం చేశాను. మామూలుగా విమాన ఛార్జీలు ఎంతుంటాయో అదే విధంగా సీ-ప్లేన్ ఛార్జీలు కూడా ఉండే స్థాయికి తేగలిగితే ఈ రంగానికి మంచి భవిష్యత్తు ఉంటుంది. సీ-ప్లేన్‌కు ఎక్కడా విమానాశ్రయాలు అవసరం లేదు. 934 కి.మీ. మేర మనకు తీరప్రాంతం ఉంది. పక్కనే నగరాలున్నాయి. సీ-ప్లేన్ సహాయంతో పనులను చక్కబెట్టుకునే పరిస్థితి ఉంటుంది. రాబోయే రోజుల్లో విమానాశ్రయాలే కాకుండా సీ-ప్లేన్ ద్వారా ఎక్కడికక్కడ రవాణా సదుపాయాలు ఏర్పాటుచేసుకునే పరిస్థితి వస్తుంది. దానికి మనం కృషిచేయాల్సిన అవసరముంది. ఒక్క రూపాయి ఖర్చుపెట్టకుండా హైదరాబాద్‌లో శంషాబాద్ ఎయిర్‌పోర్టు తీసుకొచ్చాం. ఈరోజు ఆ విమానాశ్రయం వల్ల 18-20 శాతం వృద్ధిరేటు పెరిగే పరిస్థితి వచ్చింది. దేశంలో 800 ఫ్లయిట్లు ఉన్నాయి.. 275 హెలికాప్టర్లు ఉన్నాయి. ఈరోజు రామ్మోహన్ నాయుడుకు ఒకటే చెబుతున్నా. రాబోయే ఏడాది కాలంలో పది స్లీ-ప్లేన్స్ అభివృద్ధి చేయండి.. ఒకటి, రెండు సీ-ప్లేన్‌లను ఇక్కడే వాడుకునేందుకు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చాను. ఒకప్పుడు మొత్తం మనమే చేయాలనేది విధానం.. ఇప్పుడు ప్రభుత్వ విధానం.. మనం ఒక పాలసీ ఇస్తే ప్రైవేటు వ్యక్తులు వచ్చి పెట్టుబడులు పెట్టి సంపద సృష్టించే పరిస్థితికి వచ్చారు. దీన్నే మనం ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) విధానం అన్నాం. రోడ్లు వచ్చినా, విమానాశ్రయాలు వచ్చినా, విద్యుత్ వచ్చినా, అనేక మౌలిక వసతులు వచ్చినా అన్నీ పీపీపీలో వచ్చే పరిస్థితి వచ్చింది. భూసార స్థాయిని కూడా డ్రోన్లు ద్వారా, శాటిలైట్ల ద్వారా తెలుసుకునే పరిస్థితి వస్తుంది. పంట ఎంత వస్తుందో డ్రోన్ల ద్వారా అంచనా వేసి.. కోతలకు, మార్కెటింగ్‌కు ముందుగానే ఏర్పాట్లు చేసుకునే పరిస్థితి వస్తుంది. నాలెడ్జ్ ఎకానమీలో పెను మార్పులు వచ్చాయి. ఇంకా వస్తాయి. రాబోయే రోజుల్లో హార్డ్ వర్క్ కంటే స్మార్ట్ వర్క్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. స్మార్ట్ వర్క్ వల్ల పదిరెట్లు ఎక్కువ పనిచేసే అవకాశం వస్తుంది. రియల్‌టైమ్ డేటాతో విప్లవాత్మక ప్రయోజనాలు ఉంటాయి. భవిష్యత్తులో ఏ నిర్ణయమైనా 80 శాతం కచ్చితత్వంతో తీసుకుంటే ఆ నిర్ణయం వల్ల మంచి ఫలితాలు వస్తాయి. టూరిజం వల్ల వైట్ కాలర్ జాబ్స్ వస్తాయి.

టూరిజానికి ఇండస్ట్రియల్ స్టేటస్ ఇచ్చాం. త్వరలోనే విధానం వస్తుంది. మంచి హోటళ్లు తీసుకొస్తాం. ఆతిథ్యానికి ప్రాధాన్యం ఇస్తాం. కోనసీమ, అరకు వంటి సుందర ప్రాంతాలు ఉన్నాయి. అరకులో ప్రకృతి సోయగాలను చూస్తూ కాఫీ తాగితే వచ్చే అనుభవం పారిస్‌లో రాదని చెబుతున్నా. రాష్ట్రంలో లా అండర్ ఆర్డర్ సమస్య ఉంటే టూరిజం రాదు. రౌడీలుంటే ఈ ప్రాంతానికి ఎవరూ రారు. ప్రశాంతమైన వాతావరణం ఉంటే ఆ ప్రశాంతమైన వాతావరణం కోసం ప్రపంచం మొత్తం వచ్చే పరిస్థితి వస్తుంది. పరిశ్రమలు వస్తాయి. మన భవిష్యత్తు బాగుంటుందని పేర్కొన్నారు.

మార్చి నుంచి..

సున్నిపెంటను తిరుపతి నివాస యోగ్యంగా చేస్తామని స్పష్టం చేశారు. గండికోట.. ప్రపంచంలో టాప్ టెన్ టూరిజం ప్రదేశాల్లో ఒకటి అని.. గండికోటలో సీ ప్లేన్ ఆపరేషన్లు ఉంటాయని తెలిపారు. మార్చి నుంచి సీ ప్లేన్ సర్వీసు సేవలు ప్రారంభమవుతాయని వెల్లడించారు. అరకు, లంబసింగి, కాకినాడ కలిపితే టూరిజంగా అభివృద్ధి చేస్తే ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందుతుందన్నారు. మనం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ఇతరులే మన దగ్గరకు వచ్చేలా టూరిజం డెస్టినేషన్ కు ప్రాధాన్యత ఇస్తామన్నారు. టూరిజం డెవలప్ చేస్తే ఫైవ్ స్టార్ హోటల్లు, హౌసెస్ వస్తాయని..




ఎకానమీ పెరుగుతుందని వివరించారు.

డ్రోన్ హబ్ గా ఓర్వకల్లు..

ఐదేళ్లలో వ్యవస్థలను జగన్ నాశనం చేశారని.. నిధులను డైవర్ట్ చేసి టోటల్ గా రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం సహకారం వల్ల రాష్ట్రం వెంటిలేటర్ నుంచి బయటపడిందన్నారు. పెన్నా, గోదావరి, వంశధార నదులు కలిపి రాయలసీమకు నీళ్లు తీసుకొస్తే.. బిగ్ ఛేంజర్ అవుతుందని వ్యాఖ్యానించారు. త్వరలోనే గుడ్ న్యూస్ వింటారని.. రాయలసీమలో అపారమైన వనరులు ఉన్నాయని.. వాటినన్నిటినీ ఉపయేగించుకుంటామని అన్నారు. ఓర్వకల్లును డ్రోన్ హబ్ గా చేసి ప్రపంచ దేశాలకు డ్రోన్ లు ఎగుమతి చేసేలా చేస్తామన్నారు.

వార్నింగ్..

ఆడ పిల్లల జోలికి వస్తే తమ ప్రభుత్వం ఏ మాత్రం సహించదన్నారు. పోలీసులు తోక జాడిస్తే అదే లాస్ట్ రోజు అవుతుందని.. ఫేక్ అకౌంట్లతో సభ్యత సంస్కారం మరిచిపోయి ప్రవర్తిస్తే ట్రీట్మెంట్ వేరేలా ఉంటుందని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. వైసీపీ వాళ్ల ఆడ బిడ్డల జోలికి వచ్చినా వదిలి పెట్టమని వార్నింగ్ ఇచ్చారు. బాబాయ్ ని చంపి గుండెపోటు అంటే తాను కూడా నమ్మానన్నారు. నారాసుర రక్త చరిత్ర అని తనపై బురద చల్లారని.. ఆ రోజు ముఖ్యమంత్రిగా ఉన్న నేను వారిని లోపలేసుంటే అప్పుడే అన్ని నిజాలు బయటపడేవన్నారు. మర్యాదగా ఉంటే మర్యాదగా ఉంటాం... ఆడబిడ్డల జోలికి వస్తే ఊరుకునేది లేదు అని హెచ్చరించారు. నేను ఒక నిర్ణయం తీసుకున్నానంటే ఎంత కఠినంగా ఉంటానో మీకు తెలుసు... 95 సీఎం అంటే ఏంటో ఇంకా కొంతమందికి అర్థం కావడంలేదు... అప్పటికింకా వీళ్లు పుట్టి ఉండరు... ఒకవేళ పుట్టినా గోలీలు ఆడుకుంటూ ఉంటారు... అందుకే 1995 సమయంలోని కాక వీళ్లకు తెలియదు అని వ్యాఖ్యానించారు. రౌడీయిజాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించలేది లేదని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు.

"తల్లి, చెల్లి అంటే ఏమాత్రం గౌరవం లేని వ్యక్తి జగన్. మాకు సభ్యత, సంస్కారం ఉన్నాయి. అయితే మృగాలను ఎలా నిలువరించాలో మాకు తెలుసు. రౌడీలు, గూండాల ఆటలు నా దగ్గర సాగవు. సోషల్ మీడియాలో ఇష్టానుసారం అసభ్యకర పోస్టులు పెడితే కఠిన చర్యలు ఉంటాయని గుర్తించాలి. వ్యక్తిత్వ హననానికి పాల్పడితే వదిలిపెట్టేది లేదు" అని స్పష్టం చేశారు.

## అమరావతిలో సీప్లేన్ డెమో మనందరికీ గర్వకారణం

-మొదటిపేజీ తరువాయి

ఎదురైన సమస్యలను పరిష్కరించి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు గారి సలహాలు, సూచనలతో ప్రస్తుతం సీప్లేన్ డెమోను రీలాంచ్ చేస్తున్నట్లు వివరించారు. ఈమేరకు విజయవాడలోని పున్నమి ఘాట్ వద్ద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీప్లేన్ డెమో కార్యక్రమానికి కేంద్ర మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... చంద్రబాబు ఆశీస్సులతో తాను కేంద్ర మంత్రి కావడం, సివిల్ ఏవియేషన్ శాఖ బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ రంగంలోని అవకాశాలన్నింటినీ ఉపయోగించి భారతదేశాన్ని సివిల్ ఏవియేషన్ రంగంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావాలని చంద్రబాబు తనకు సూచించారన్నారు. ఆయన సూచనలతో ఛాలెంజింగ్ గా పనిచేయాలని తన శాయశక్తులా కృషిచేస్తున్నట్లు వివరించారు. సివిల్ ఏవియేషన్ అంటే కేవలం ఎయిర్ పోర్టులు, ఎయిర్ ప్లేన్స్ మాత్రమే కాదని మంత్రి గుర్తుచేశారు. ఎయిర్ పోర్టులు లేనిచోట కొత్త వాటిని నిర్మించడం కొంత కష్టమైన పని అని, దీనికి అవసరమైన భూసేకరణ కష్టంగా మారిందని చెప్పారు. ఈ క్రమంలోనే సీప్లేన్ ద్వారా ప్రయాణికులను చేరవేసే ప్రత్యామ్నాయం ఆలోచించినట్లుతెలిపారు. మన దేశంలోని ఓ చిన్న జిల్లా పరిమాణంలో ఉండే మాల్దీవులలో వందలాది సీప్లేన్ లు నిత్యం ఎగురుతున్నాయని చెప్పారు. మాల్దీవులతో పోలిస్తే భారతదేశంలో సీప్లేన్లకు ఎంతో పొటెన్షియల్ ఉందని వివరించారు. ఈ విషయంలో ఏపీ సీఎం చంద్రబాబు సూచనలతో సీప్లేన్ లాంచింగ్ లో ఎదురవుతున్న సమస్యలపై నిపుణులతో చర్చించామన్నారు. అవరోధాలను అధిగమించి, నిపుణుల మార్గదర్శకాలతో ఈ రోజు అమరావతిలో సీప్లేన్ డెమో లాంచ్ చేస్తున్నామని మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఎక్కడెక్కడి నుంచో ఈ కార్యక్రమానికి వచ్చారని, వారందరికీ ధన్యవాదాలు అని మంత్రి చెప్పారు.

### చంద్రబాబుపై పొగడ్తల వర్షం

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తన ప్రసంగంలో ఏపీ సీఎం చంద్రబాబుపై పొగడ్తల జల్లు కురిపించారు. ఆకాశంలో చంద్రుడు ఉంటే భూమికి పున్నమి వెలుగు అని, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ కు చంద్రబాబు వల్ల వెలుగు అని అన్నారు. చంద్రబాబు తన ఆలోచనలతో అసాధ్యాన్ని సుసాధ్యం చేసే గొప్ప నాయకుడని, ఆయన శిష్యుడ్ని కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. చంద్రబాబుతో కలిసి పనిచేయడమంటే జెట్ స్పీడ్ తో ముందుకు వెళ్లడమేనని, ఆయనను అందుకోవడం అంత తేలిక కాదని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సీప్లేన్ డెమో లాంచింగ్ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుని ఇంత చక్కగా నిర్వహించడం సంతోషకరమని రామ్మోహన్ నాయుడు చెప్పారు.

## రాష్ట్రానికి పెనుముప్పుగా డ్రగ్స్

-మొదటిపేజీ తరువాయి

డ్రగ్స్ మాఫియా, గంజాయి సాగు, సంబంధిత నేర కార్యకలాపాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించాలి. కొంతకాలం క్రితం విశాఖపట్నంలో సీజ్ చేసిన డ్రగ్స్ లింకులు విజయవాడలోని ఒక వ్యాపార సంస్థలో తేలాయి. ఇలాంటివి ఇంకా చాలా ఉన్నాయి. గత పాలనలో డ్రగ్ మాఫియా బాగా అభివృద్ధి చెందింది. నేరగాళ్లను కట్టడి చేసేందుకు కేంద్రం చర్యలు తీసుకోవాలి. దీనికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక అవసరం" అని జనసేనాని ట్వీట్ చేశారు. ఇప్పుడీ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## ఏపీలో డైవర్షన్ పాలిటిక్స్



-మొదటిపేజీ తరువాయి

అన్నారు. ఈ సందర్భంగా గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం శాంతిభద్రతల విషయంలో విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు. వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలను అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని ఆరోపించారు. నిజంగా వైసీపీ కార్యకర్త తప్పుడు పోస్టులు పెడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులు చట్టం ప్రకారం వ్యవహారించాలని అన్నారు. తాము ఫిర్యాదు చేస్తే కనీసం రసీదు ఇవ్వలేదని.. సంతకం పెట్టి కూడా కొట్టేశారని మండిపడ్డారు అక్రమ అరెస్టులపై న్యాయ పోరాటం చేస్తామని చెప్పారు. విశాఖపట్నంలో పట్టుబడిన డ్రగ్స్ కంటైనర్ వెనుక ఎవరున్నారనేది తేల్చాలని అన్నారు. ఇప్పటికి జగన్‌పై ఆరోపణలు చేయడం సరికాదని చెప్పారు. తప్పు చేస్తే చర్యలు తీసుకోండి. కావాలని ఇబ్బందులు పెడితే వదిలే ప్రసక్తే లేదని గుడివాడ అమర్నాథ్ హెచ్చరించారు.

## నేడు ఒక అద్భుతం ఆవిష్కృతమైంది



ఏపీ టూరిజం చరిత్రలో నేడు మరో కీలక ఘట్టం నమోదైంది. సీఎం చంద్రబాబు, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు విజయవాడ నుంచి శ్రీశైలంకు సీప్లేన్ సర్వీస్ ను ప్రారంభించారు. ఈ డెమో కార్యక్రమంలో ఏపీ టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేశ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇవాళ ఇక అద్భుతాన్ని ఆవిష్కరించిన సందర్భం అని అభివర్ణించారు. అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల కాలంలోనే, నిరంతరం అనేక సంస్కరణలు చేపడుతూ... సంక్షేమాన్ని, అభివృద్ధిని ఏకకాలంలో ముందుకు తీసుకెళుతున్న సీఎం చంద్రబాబు కీర్తికిరీటంలో ఈ సీప్లేన్ ఒక కలికితురాయి అని పేర్కొన్నారు. "మనం జలయానం చేశాం, ఆకాశ యానం చేశాం... ఇవాళ మనం జలంతో పాటు, ఆకాశంలోనూ ప్రయాణించే వినూత్న కార్యక్రమం ప్రారంభించుకున్నాం. జలమార్గం ద్వారా ఆకాశమార్గంలోకి ప్రయాణించడం అనే ఈ సీ ప్లేన్ కార్యక్రమాన్ని ఆవిష్కరించడం కేంద్ర విమానయాన శాఖకు, ఏపీ టూరిజం శాఖకు గర్వకారణం. ఏపీకి 974 కిలోమీటర్ల పొడవైన సముద్ర తీర ప్రాంతం ఉంది. కృష్ణా, గోదావరి, పెన్నా వంటి జీవనదులు మనకున్నాయి. దాంతో పాటు అటవీప్రాంతం, ప్రకృతి రమణీయత ఉన్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. కానీ గడచిన ఐదేళ్లలో ఏపీ పర్యాటక రంగాన్ని సమూలంగా నాశనం చేసిన ఒక దుర్మార్గమైన ప్రభుత్వాన్ని చూశాం. ఇవాళ సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో, ఆయనకు సహకారంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో... ఏపీ టూరిజంను మళ్లీ పట్టాలెక్కించేందుకు కృషి చేస్తున్నారు. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ కూడా సహకారం అందిస్తున్నారు. ఈ సీ ప్లేన్ కార్యక్రమాన్ని సుస్థిరం చేసుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాం" అని వివరించారు.

# పదవుల పండగ!

-మొదటిపేజీ తరువాయి

అడ్వైజర్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ( స్టూడెంట్స్ ఎథిక్స్ అండ్ వాల్యూస్ )గా నియమించారు. అదేవిధంగా శాసన మండలి మాజీ చైర్మన్
మహమ్మద్ షరీఫ్ (టీడీపీ)కి అడ్వైజర్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ( మైనార్టీ అఫైర్స్ )గా నియమిస్తూ క్యాబినెట్ ర్యాంక్ హోదా కల్పించారు. అదేవిధంగా ఏపీ శెట్టి బలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ - కూడిపూడి సత్తిబాబు ( రాజమండ్రి - టిడిపి), ఏపీ గవర వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ - మాల సురేంద్ర ( అనకాపల్లి - టిడిపి ), ఏపీ కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రోనంకి కృష్ణం నాయుడు ( నరసన్నపేట - టిడిపి ), ఏపీ కొప్పుల వెలమ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్- పీవీజీ కుమార్ ( మాడుగుల - టిడిపి ), ఏపీ కురుబ - కురుమ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ - దేవేంద్రప్ప ( ఆదోని - టిడిపి ), ఏపీ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ - ఆర్ సదాశివ ( తిరుపతి - టిడిపి ), ఏపీ రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ - సావిత్రి ( అడ్వొకేట్ - బీజేపీ ),
ఏపీ తూర్పు కాపు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ - పాలవలస యశస్వి ( శ్రీకాకుళం - జనసేన ), ఏపీ వాల్మీకి - బోయ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ - కపత్రాల సుశీలమ్మ ( బోజమ్మ ) ( ఆలూరు - టిడిపి )ను నియమించారు. ఏపీ వన్యకుల క్షత్రియ ( వనేరెడ్డి, వన్నికాపు, పల్లి కాపు, పల్లి రెడ్డి) కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ - సి ఆర్ రాజన్ ( చంద్రగిరి -టిడిపి), ఏపీ యాదవ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ - నరసింహ యాదవ్( తిరుపతి - టిడిపి ), ఏపీ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ - చిలకలపూడి పాపారావు ( రేపల్లె - జనసేన), ఏపీ గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ - వీరంకి వెంకట గురుమూర్తి ( పామర్రు - టిడిపి ), ఏపీ కోపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ - గండి బాబ్జి ( పెందుర్తి - టిడిపి), ఏపీ శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ విజయవాడ - మంజులా రెడ్డి రెంటిచింతల - ( మాచర్ల - టిడిపి), ఏపీ స్టేట్ బయో - డైవర్సిటీ బోర్డు - నీలాయపాలెం విజయకుమార్ (తిరుపతి - టిడిపి ), ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ - జీవి రెడ్డి ( మార్కాపురం - టిడిపి ), ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ - మన్నవ మోహన్ కృష్ణ ( గుంటూరు వెస్ట్ టిడిపి ), ఏపీ కల్చరల్ కమిషన్ - తేజస్వి పొడపాటి ( ఒంగోలు - టిడిపి), ఏపీ ఎన్విరాన్మెంట్ మ్యానేజ్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ - పొలంరెడ్డి దినేష్ రెడ్డి ( కోవూరు - టిడిపి ), ఏపీ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ - సుజయ్ కృష్ణ రంగారావు ( బొబ్బిలి - టిడిపి ), ఏపీ గ్రంథాలయ పరిషద్ - గోనుగుంట్ల కోటేశ్వర రావు ( నరసరావుపేట - టిడిపి ), ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ - డేగల ప్రభాకర్ ( గుంటూరు ఈస్ట్ - టిడిపి ), ఏపీ ఖాదీ అండ్ ఇండస్ట్రీస్ బోర్డు ( కేకే చౌదరి - కోడూరు - టిడిపి ), ఏపీ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ - చిల్లపల్లి శ్రీనివాస రావు ( జనసేన ), ఏపీ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ - ప్రగడ నాగేశ్వర రావు ( యలమంచిలి - టిడిపి ), ఏపీ స్టేట్ అగ్రికల్చర్ మిషన్ - మరెడ్డి శ్రీనివాస రెడ్డి ( ఒంగోలు - టిడిపి ), ఏపీ స్టేట్ ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ - ఆనం వెంకట రమణా రెడ్డి ( నెల్లూరు రూరల్ - టిడిపి ), ఏపీ స్టేట్ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ - రఘురామ రాజు గొట్టిముక్కల ( విజయవాడ సెంట్రల్ - టిడిపి ), ఏపీ స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ - సావల దేవదత్ (తిరువూరు - టిడిపి ), ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ - రావి వెంకటేశ్వర రావు ( గుడివాడ - టిడిపి ), ఏపీ ఉమెన్స్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ - కావాలి గ్రీష్మ ( రాజాం - టిడిపి ) ఏపీఎస్ఆర్టిసి రీజనల్ బోర్డు ఛైర్మెన్ ( దోన్నుదొర - టిడిపి( విజయనగరం జోన్ ) , రెడ్డి అప్పల నాయుడు - జనసేన( విజయవాడ జోన్ ), సురేష్ రెడ్డి - బీజేపీ( నెల్లూరు జోన్ ) , పోలా నాగరాజు - టిడిపి ( కడప జోన్ ), ఏపీ హ్యాండ్ లూమ్ కోపరేటివ్ సొసైటీ - సజ్జా హేమలతా ( చీరాల - టిడిపి )లను నియమించారు. వీరితో పాటు ఏపీ నాటక అకాడమీ - గుమ్మడి గోపాల కృష్ణ ( పామర్రు - టిడిపి ), ఎన్టీఆర్ వైద్య సేవ - సీతారామ సుధాకర్ ( విశాఖపట్నం సౌత్ - టిడిపి ), స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ మిషన్ - కొమ్మారెడ్డి పట్టాభి రామ్ ( విజయవాడ వెస్ట్ - టిడిపి ), అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - స్వామినాయుడు ఆలాడ ( అమలాపురం - టిడిపి ), అనంతపూర్ - హిందూపూర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - టి.సి. వరుణ్ - అనంతపూర్ - జనసేన ), అన్నమయ్య అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - రూపానంద రెడ్డి ( కోడూరు - టిడిపి ), బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - సలగల రాజశేఖర్ బాబు ( బాపట్ల - టిడిపి ), బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - తెంటు లక్ష్మి నాయుడు ( బొబ్బిలి - టిడిపి ), చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - కే. హేమలత ( చిత్తూరు - టిడిపి ), కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - తుమ్మల రామస్వామి ( కాకినాడ - జనసేన ), కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - సోమిశెట్టి వెంకటేశ్వర్లు ( కర్నూలు - టిడిపి ), మచిలీపట్టణం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - మట్టా ప్రసాద్ ( మచిలీపట్నం - బీజేపీ ), నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ( నెల్లూరు రూరల్ - టిడిపి ), రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - బోడ్డు వెంకటరమణ చౌదరి ( రాజానగరం - టిడిపి), శ్రీకాకుళం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - కోరికన రవికుమార్ ( శ్రీకాకుళం - జనసేన ), విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ - ప్రణవ్ గోపాల్ ( విశాఖపట్నం ఈస్ట్ ), ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ - ముస్తాక్ అహ్మద్ ( నంద్యాల టిడిపి ), ఏపీ ఆర్య వైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ - డి. రాకేష్ ( విజయవాడ వెస్ట్ - టిడిపి), ఏపీ క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ - వి. సూర్యనారాయణ రాజు ( కనకరాజు సూరి ) ( భీమవరం - జనసేన ), ఏపీ స్టేట్ కాపు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ - కొత్తపల్లి సుబ్బారాయుడు ( నరసాపురం - జనసేన), ఏపీ మాదిగ వెల్ఫేర్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ - ఉండవల్లి శ్రీదేవి ( తాడికొండ - టిడిపి ), ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ - డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్ ( ఒంగోలు - జనసేన ), ఏపీ గిరిజన కోపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ - కిడారి శ్రావణ్ ( అరకు వ్యాలీ - టిడిపి ) లను నియమించారు.

## వైసీపీకి మరో షాక్.. బీజేపీలోకి కన్నబాబు?

**ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీతో అంటీముట్టనట్టు వ్యవహరిస్తున్న కన్నబాబు**

**జిల్లా అధ్యక్ష పదవి అప్పగించినా అదే తీరు**

**బీజేపీలో చేరేందుకు ఢిల్లీ స్థాయిలో మంతనాలు**

సార్వత్రిక ఎన్నికల్లో దారుణ పరాభవం తర్వాత వైసీపీకి వరుసగా ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. ఆ పార్టీ నేతలు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. తాజాగా, కాకినాడ జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కురసాల కన్నబాబు పార్టీని వీడేందుకు సిద్ధమైనట్టు వార్తలు వస్తున్నాయి. ఓటమి తర్వాత ఆయన పార్టీతో అంటీముట్టనట్టు వ్యవహరిస్తున్నారు. క్యాడర్‌కు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఎన్నికల్లో పార్టీ ఓటమి తర్వాత కన్నబాబుకు జగన్ జిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించినప్పటికీ ఆయన మాత్రం పెద్దగా క్రియాశీలంగా కనిపించడం లేదు. మీడియా ముందుకు కూడా రావడం లేదు. వైసీపీకి భవిష్యత్తు లేకపోవడంతో పార్టీ మారాలని నిర్ణయించుకున్నారని, టీడీపీ, జనసేన పార్టీల్లో చేరే అవకాశం లేకపోవడంతో జాతీయ పార్టీ అయిన బీజేపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఈ మేరకు ఢిల్లీ స్థాయిలో మంతనాలు జరుపుతున్నట్టు జోరుగా ప్రచారం జరుగుతోంది.

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# కారుమంచి ఘటనపై రిమ్స్ వద్ద ఉద్రిక్తత

బాధితులను కలిసేందుకు ప్రయత్నించిన
వైసీపీ, దళిత సంఘాల నాయకులు
అడ్డుకున్న పోలీసులు
ఘటన జరిగి నాలుగు రోజులు దాటుతున్న ఎందుకు ఎఫ్ఐఆర్ కట్టలేదు
ప్రశ్నించిన మాజీమంత్రి ఆదిమూలపు
మానవత్వాన్ని మరుస్తున్న పోలీసు యంత్రాంగం
మాజీ పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ మాదాసి
ఆందోళన మరింత ఉధృతం చేస్తాం
వైసీపీ నాయకులు వరికూటి
న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం
దళిత నేత నీలం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 9)
కారుమంచి విద్యార్థినిపై కీచక ఉపాధ్యాయుడు అఘాయిత్యంపై న్యాయం చేయాలంటూ వైసీపీ నేతలు, దళిత సంఘాల నేతలు డిమాండ్ చేశారు. బాధితులను పరామర్శించేందుకు ఒంగోలు రిమ్స్ వద్దకు నాయకులు చేరారు. పోలీసులు అడ్డుకోవడంతో రిమ్స్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా వైసీపీ నాయకులకు, దళిత నాయకులకు పోలీసులకు మధ్య వాగ్దానం నెలకొంది. పోలీసులు వైసిపి నాయకులను బాధితులను కలుసుకునేందుకు నిరాకరించడంతో నాయకులు రోడ్డుపైనే భైటాయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ దళిత మంత్రి నియోజకవర్గంలో దళిత బాలికపై అత్యాచారం జరిగిన నాలుగు రోజులు అవుతున్న ఇప్పటికీ ఎఫ్ఐఆర్ కట్టకపోవడం రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితికి అద్దం పడుతుందన్నారు. హెూం శాఖ మంత్రి ఒక దళిత యువతీ అయినప్పటికీ ఆమె చేయవలసిన బాధ్యతల కన్నా, మాజీ ముఖ్యమంత్రి జగన్ ను తిట్టటమే ప్రధాన బాధ్యతగా తీసుకున్నారన్నారు. పోలీసులు బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినప్పటికీ ఎఫ్ఐఆర్



కట్టలేదన్నారు. ఎఫ్ఐఆర్ లేదు కాబట్టి తాము చర్యలు తీసుకోలేమని డిఇఓ కార్యాలయం అధికారులు పేర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫోక్సో (తరువాయి 4లో...)

# గల్లీ లీడర్‌ని కాదు గెలిచిన ఎమ్మెల్యేని ఇష్టారాజ్యాంగా దోచుకుంటుంటే చూస్తూ ఊరుకోం

అవినీతిని ప్రశ్నిస్తే కేసుపెట్టి బెదిరిస్తారా
నియోజవర్గం అవినీతిపై చర్చకు సిద్ధమా..?
తప్పుడు కేసులకు భయపడేదే లేదు
64 టన్నుల అక్రమ రేషన్ బియ్యంలో నీ వాటా ఎంత
మరి వారి పై కేసులు ఎక్కడా
అవినీతిని ప్రశ్నిస్తే కేసులు పెడతారా



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, నవంబర్ 9)
తప్పుడు కేసులు పెడితే భయపడటానికి తానేమీ గల్లీ లీడర్‌ను కాదని, గెలిచిన ఎమ్మెల్యేను అని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. యర్రగొండపాలెం పోలీసులు తన పై కేసు నమోదు చేయడం పై వైసిపి క్యాంప్ కార్యాలయంలో శనివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.

4

# రోగులకు సంబంధించిన రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 9)
ఆసుపత్రికి, రోగులకు సంబంధించిన రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. శనివారం ఆమె కొత్తపట్నం మండలంలోని ఈతముక్కల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గర్భిణుల తో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రతి నెల కాన్పుల కోసం ఎంతమంది ఆసుపత్రికి వస్తున్నారు, ఎన్నో కాన్పు కోసం వస్తున్నారు, గర్భిణి అని నిర్ధారణ అయినప్పటి నుంచి వారికి అందిస్తున్న మందులు, వారి ఆరోగ్య పర్యవేక్షణ తదితర వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ల్యాబ్, కాన్పుల గది, ఆఫీసును పరిశీలించి సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకం చేసిన సిబ్బంది అందరూ వాస్తవంగా విధులలో ఉన్నారో లేరో కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆయా ఉద్యోగుల విధులకు సంబంధించిన విధివిధానాలు, వారు నిర్వహిస్తున్న రిజిస్టర్లను ఆమె తనిఖీ చేశారు. ఓ.పీ.ల నమోదు రిజిస్టర్లు, ఎనీమియా రిజిస్టర్లు, ల్యాబ్ రిజిస్టర్ల నిర్వహణలో నిర్దిష్ట విధానం లేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని అన్ని ఆసుపత్రుల రిజిస్టర్ల నిర్వహణలో ఏకరూపత (యూనిఫామ్) ఉండేలా చూడాలని డీఎంహెచ్వో సురేష్ కుమార్ ను ఆదేశించారు. (తరువాయి 4లో...)



# వైసీపీ నేతలూ...ఫేక్ ప్రచారం మానుకోండి

దిశ చట్టం పేరుతో మహిళలను మోసం చేసింది జగన్ కాదా?
ప్రజలు ఛీ కొట్టినా ఆదిములపు సురేష్ తన తీరు మార్చుకోలేదు
బాలిక భవిష్యత్ దృష్ట్యా గోప్యంగా, నిష్పక్షపాతంగా విచారణ
రాష్ట్ర సాంఘిక, సంక్షేమశాఖ మంత్రి
డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, నవంబర్ 9)
వైసీపీ నేతల్లారా..ఇకనైనా ఫేక్ ప్రచారం మానుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి వైసీపీ నాయకులకు హితవు పలికారు. మండలంలోని నాయుడుపాలెంలోని ఆయన నివాసంలో ఆయన మీడియాకు వీడియో సందేశం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ నేతల స్వార్థ రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. కారుమంచి ఘటనలో బాలిక భవిష్యత్ దృష్ట్యా గోప్యంగా, నిష్పక్షపాతంగా విచారణ జరుగుతోందని మంత్రి స్పష్టం చేశారు. కానీ వైసీపీ నేతలు పరామర్శ పేరుతో రిమ్స్ వద్ద చట్టాన్ని చేతుల్లోకి తీసుకునేలా ప్రవర్తించడం దుర్మార్గపు చర్యగా మంత్రి అభివర్ణించారు. నిష్పక్షపాతంగా విచారణ చేస్తున్న అధికారులను బెదిరించడం ఏంటి అని ప్రశ్నించారు. వైసీపీ హయంలో మహిళల పై 2 లక్షలకు పైగా అఘాయిత్యాలు జరిగితే ఏం చర్యలు తీసుకున్నారు? లేని దిశ చట్టం పేరుతో మహిళలను మోసం చేసింది జగన్ కాదా? అని వైసీపీ నాయకులపై మంత్రి మండిపడ్డారు. మొన్న చిత్తూరు జిల్లాలో తమ కూతురి పై అత్యాచారం జరగలేదని బాలిక తల్లిదండ్రులు చెబుతున్నా వైసీపీ నేతలు మాత్రం అఘాయిత్యం జరిగిందంటూ తప్పుడు ప్రచారం చేశారన్నారు. వైసీపీ నేతలు తమ రాజకీయ లబ్ధి కోసం బాలికల గౌరవానికి భంగం వాటిల్లేలా తప్పుడు ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. వైసీపీ నేతలు ఇకనైనా ఫేక్ ప్రచారం మానుకోవాలని సూచించారు. వైసీపీ నేతల్లాగా తప్పుడు రాజకీయాలు చేయాల్సిన అవసరం తమకు లేదని తేల్చి చెప్పారు. ఆదిమూలపు సురేష్ని నియోజకవర్గ ప్రజలు ఛీ కొట్టినా తన తీరు మార్చుకోలేదని ఎద్దేవా చేశారు. కొండపి నియోజకవర్గంలో తన మీద ముగ్గురు వ్యక్తులు పోటీ చేసి ఒక్కరు కూడా గెలవలేకపోయారని మంత్రి స్వామి అన్నారు. ఇప్పుడు వైసీపీ ఇంచార్జ్ కోసం వారిలో వారే పోటీ పడుతున్నారన్నారు. ఎవరొచ్చినా కొండపిలో వైసీపీకి చోటు లేదని మంత్రి డాక్టర్ డోలా జోస్యం చెప్పారు.



# గల్లీ లీడర్‌ని కాదు గెలిచిన ఎమ్మెల్యేని ఇష్టారాజ్యాంగా దోచుకుంటుంటే చూస్తూ ఊరుకోం





నియోజకవర్గంలో ఇష్టారాజ్యాంగా దోచుకుంటుంటే చూస్తూ ఊరుకోమని అవినీతిని ప్రశ్నిస్తే కేసుపెట్టి బెదిరిస్తారా అని ఆగ్రహించారు. వైసీపీ సానుభూతి పరులపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి సమర్ధించుకుంటుందన్నారు. ఎవరైనా హద్దు మీరి మాట్లాడితే ఉపేక్షించాల్సిన అవసరం లేదన్నారు. కొంత మంది స్వార్థపు నాయకులు ఒక దుర్బుద్ధితో కావాలనే కేసులు బనాయించారనేందుకు నిదర్శనం తన పై కేసు నమోదు అవ్వడం అని అన్నారు. ప్రభుత్వం చేస్తున్నటువంటి తప్పులను ప్రశ్నిస్తూ ప్రభుత్వం నుండి ప్రజలకు చేరాల్సిన ప్రతి విషయాన్ని, ప్రతి పథకాన్ని దళారులకు చేరకుండా ప్రజలకు చేర్చడమే మా ఉద్దేశమని ఆయన అన్నారు. గత ప్రభుత్వం కంటే టీడీపీ అధికారంలోకి వచ్చాక యర్రగొండపాలెం నియోజకవర్గంలో పోలీస్ స్టేషన్‌లలో నమోదు చేసిన కేసులు ఎన్ని, వైసీపీ నాయకులు, కార్యకర్తలపై రౌడీ షీట్‌లు, నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేశారని ఆయన మండిపడ్డారు. విచారిస్తే అన్ని వాస్తవాలు తెలుస్తాయన్నారు. పంచాయతీ సర్పంచులు నిధులను డ్రా చేయకుండా అధికారులతో టీడీపీ ఇంచార్జి ఎరిక్షన్ బాబు అడ్డుకోవడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. ఇక్కడ దోచుకునే సిస్టంకి నేను అడ్డుపడుతున్నాననే కారణంతో తన పై కక్ష్య కట్టి సూత్రధారులు తెరవెనుక ఉండి పాత్రదారులతో మాట్లాడిస్తూ అక్రమ కేసులకు తెరలేపుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎవరైతే పది మంది ఆర్థికంగా లాభపడి మాట్లాడుతున్నారో తన పై కక్ష్య కట్టి విషాన్ని చిమ్మే ప్రయత్నం చేస్తున్నారు. వారు తప్ప కూటమి ప్రభుత్వంలో హర్షిస్తున్న ఏ నాయకుడు అయినా, కార్యకర్త అయిన ఉన్నాడేమో చెప్పండి అన్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం అభిమానులే మీ పార్టీని వ్యతిరేకిస్తున్న పరిస్థితి మీ టీడీపీ నాయకుడు ఎరిక్షన్ బాబు తెలుసుకోవాలన్నారు. ఒక పోస్టుకి ఒక లక్ష యాభై వేలు డబ్బులు అడుగుతున్నాడని దోర్నాల మండలంలో మీ పార్టీ నాయకుడే ప్రెస్ మీట్ పెట్టాడన్న సంగతి మర్చిపోయారా అని ఎద్దేవ చేశారు. మరి మీరు ఏమి చర్యలు తీసుకున్నారని అని చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్‌ని అడుగుతున్నానని అన్నారు. అంతే గాక ఒక్క వారంలోనే రెండు లారీల అక్రమ రేషన్ బియ్యం సబ్ కలెక్టర్ పట్టుకుంటే ఏమి చర్యలు తీసుకున్నారని చంద్రబాబుని అడుగుతున్నానని అన్నారు. సోషల్ మీడియాలో నేను పెట్టే పోస్టుల కింద టీడీపీ పెత్తందార్లు పెట్టిస్తున్న వ్యాఖ్యలపై ఎటువంటి చర్యలు తీసుకున్నారని ఆయన ప్రశ్నించారు. జిల్లా ఎస్పీని ఒక్కటే అడుగుతున్నా ఒక్క లోకేష్, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు మాత్రమే విలువ ఉందా, ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే పై దుర్మార్గపు ప్రచారం పై మీకు బాధ్యత లేదా, ఎవరి మీద కేసులు కట్టారో పత్రికలకు ప్రకటనల ద్వారా విడుదల చేయాలని ఆయన మండిపడ్డారు. మీకు దమ్ము ధైర్యం ఉంటే అక్రమంగా తరలిస్తున్న రెండు లారీల రేషన్ బియ్యం ఏ గోడౌన్ నుండి పోయాయి. ఆ గోడౌన్ నిర్వహిస్తుంది ఎవరు.. ఆ కమిషన్‌లకు ఎవరు కక్కుర్తి పడుతున్నారో, ఎవరికి వాటాలు పోతున్నాయో బహిర్గతం చేయాలన్నారు. ఆగస్ట్ 5న ఓ ప్రధాన పత్రికలో పేకాట క్లబ్‌ల పై వార్త వచ్చింది. ఆగస్ట్ 5న ఓ ప్రముఖ న్యూస్ ఛానెల్‌లో ఆర్టికల్ వచ్చింది వీటి పై కూడా కేసులు కట్టారా చెప్పండి అని ప్రశ్నించారు. అనంతపురం టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చంద్రబాబు, లోకేష్‌కి చెప్పి పేకాట క్లబ్‌లు తెస్తాను అన్నారు. వారి పై కేసులు కట్టారా అని ప్రశ్నించారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పై చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్‌లు అనుచిత వ్యాఖ్యలు చేశారు. అప్పుడు ఏమైనా కేసులు నమోదు చేశారా చెప్పాలన్నారు. ఇప్పుడు ఎందుకు తన మీద కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ప్రశ్నించారు. యర్రగొండపాలెంలో జరుగుతున్న అక్రమ అవినీతిపై పోరాడుతున్నందుకే తన పై కక్ష్యతో కేసు నమోదు చేయించారన్నారు. దీని పై ఎంతవరకైనా న్యాయ పోరాటం చేస్తానని అన్నారు. ఇటువంటి కేసులకు భయపడే ప్రసక్తే లేదని, ఒక కేసుకి పది తప్పులను లెవనెత్తుతాం, ప్రతి డిపార్ట్మెంట్‌లో మీరు చేస్తున్న అక్రమాలను బయట పెడతామన్నారు. అధికారులను అడ్డం పెట్టుకొని అధికార దుర్వినియోగంకు పాల్పడి అధికారులతో చేయిస్తున్న తప్పులను ఎండగడతామన్నారు. ఎన్ని రిక్రూట్మెంట్‌లు జరిగాయో, ఎన్ని అక్రమ తొలగింపులు జరిగాయో, మంచినీటి ట్యాంకర్‌లు తోలకుండా బిల్లులు చేయిస్తున్నారో అవి అన్ని బయటకు తీసి వారందరికీ శిక్ష పడే విధంగా చేస్తానన్నారు. ఈ మీడియా సమావేశంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఉడుముల శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ అరుణా భాయ్, జెడ్పీటీసీ విజయభాస్కర్, చాపలమడుగు సర్పంచ్ సత్తిరెడ్డి, నాయుడుపాలెం సర్పంచ్ కోటిరెడ్డి, గంజివారిపల్లి సర్పంచ్ సుబ్బారెడ్డి, సయ్యద్ జబీవుల్లా, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముప్వల శ్రీహరి రావు విగ్రహానికి పలువురి నివాళి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 9)

ముప్వల శ్రీహరిరావు జయంతి సందర్భంగా ఎస్‌వికెపి డిగ్రీ కళాశాలలోని శ్రీహరి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్‌వికెపి డిగ్రీ కళాశాల ప్రెసిడెంట్ అండ్ కరస్పాండెంట్ జిసి సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపాల్ పి నాగేశ్వరరావు, అధ్యాపకులు, మానవతా చైర్మన్, ముప్వల పార్థసారథి, మిగతా మానవతా సభ్యులు వారి యొక్క శ్రేయోభిలాషులు పాల్గొని పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రెసిడెంట్ జిసి సుబ్బారావు మాట్లాడుతూ ముప్వల శ్రీహరిరావు యొక్క గొప్పతనాన్ని తెలియపరచడం జరిగింది. ఆయన చుట్టుపక్కల కళాశాలలు లేని సందర్భంలో ఈ కళాశాల స్థాపించి ఎందరో నిరుపేదలకు విద్యాదానం చేసిన వ్యక్తిగా జిసి కొనియాడారు. అలాగే శ్రావణి వెంకటేశ్వరరావు, శ్రీహరిరావు గురించి గొప్పగా మాట్లాడడం జరిగింది. అనంతరం ముప్వల పార్థసారథి ఆధ్వర్యంలో స్వీట్ హాట్ పంపిణీతో ఈ కార్యక్రమం ముగిసింది.

## రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 9)

ప్రకాశం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 10 తేదీ నుండి 13వ తేదీ వరకు ఒంగోలు లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమి నందు రాష్ట్ర స్థాయి అండర్ 11 బాల,బాలికల మిని బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమి ఫౌండర్ ప్రెసిడెంట్ అద్దంకి మురళీ కృష్ణ ఒక ప్రకటనలో తెలియచేశారు. పోటీలలో పాల్గొనతలచిన బ్యాడ్మింటన్ క్రీడాకారులు తమ వివరాలను ఎం రఘుబాబు, ఏ శశిధర్, ఫోన్ నెంబర్లు 9905756789, 9398260109 ను సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. 10వ తేదీ ఉదయం 8 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని మురళీ కృష్ణ తెలిపారు.

## జాతీయస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు దండు ఆశశ్రీ ఎంపిక




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 9)

ఒంగోలుకు చెందిన దండు శ్రీనివాస్ ప్రమోదా దంపతుల కుమార్తె దండు ఆశ శ్రీ ఇటీవల విజయవాడలో జరిగిన ఆంధ్ర రాష్ట్ర సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ అండర్ 13 విభాగం నందుసింగిల్స్ మరియు డబుల్స్ లో ద్వితీయ స్థానంలో విజయం సాధించి తన ప్రతిభను చాటింది. ఈ సందర్భంగా ఏపీ బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంశీధర్ మాట్లాడుతూ ఈ నెల 27 నుంచి 30వ తారీఖు వరకు జమ్మూ అండ్ కాశ్మీర్ నందు జరగబోయే సబ్ జూనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ కు దండు ఆశ శ్రీ ఎంపికవడం గర్వకారణం అని అభినందించారు. ఇలాంటి మరెన్నో జాతీయ అంతర్జాతీయ టోర్నీలో రాణించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సంఘం ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి, శేషి రెడ్డి, కోచ్ అమ్మన్ గౌడ్ లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీ ప్రెసిడెంట్ అద్దంకి మురళి కృష్ణ , ప్లేయర్స్ ఆశ శ్రీను అభినందించారు.

## అత్యాచారానికి గురైన దళిత మైనర్ బాలికను అదుకోండి

### చిలక అనిల్



(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, నవంబర్ 9)

మండలంలోని కారుమంచి గ్రామానికి చెందిన దళిత మైనర్ బాలిక అత్యాచారానికి గురై ఒంగోలు రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలికను ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు డాక్టర్ చిలకా అనిల్ కుమార్ పరామర్శించి బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చాడు. అత్యాచారానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కారుమంచి ఘటనపై రిమ్స్ వద్ద ఉద్రిక్తత







చట్టం ప్రకారం నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి జైలు శిక్షతో పాటు, జరిమానా విధించే అవకాశం ఉన్న పోలీసులు ఆ వైపుగా ఒక్క అడుగు వేయకపోవడం సిగ్గుపడాల్సిన విషయం అన్నారు. పోలీసులకు ప్రజాస్వామ్యం అన్న, చట్టాలు అన్న, రాజ్యాంగం అన్న, ప్రజలు అన్న కనీస బాధ్యత లేదన్నారు. దిశా పోలీస్ స్టేషన్‌లు ఎక్కడ పనిచేస్తున్నాయో చెప్పాలన్నారు. విద్యాశాఖ మంత్రి స్పందించి వెంటనే కీచక ఉపాధ్యాయుని అరెస్టు చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నంద్యాల, బద్వేల్, గుంటూరు, తిరుపతి, విజయనగరం, నేడు ఒంగోలు లలో వరుసగా ఘటనలు జరుగుతున్న ప్రభుత్వానికి కనీస స్పందన లేదన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు వైసిపి పోరాటం ఆగదన్నారు. మాజీ పి డి సి సి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ మానవత్వాన్ని మరిచిందన్నారు. చిన్నారి బాలిక జరిగిన ఘటనను ఎవరికి చెప్పుకోవాలో తెలియక తల్లికి చెప్పటంతో, వారు పోలీసులను ఆశ్రయించిన ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ కట్టకపోవడం దుర్మార్గమన్నారు. వైసిపి నాయకులు వరికూటి అశోక్ బాబు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి వైసిపి అండగా ఉంటుందన్నారు. వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు.

## కనిగిరి వాల్ పోస్టర్లను విడుదల చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 9)

కనిగిరి మండల టౌన్ అధ్యక్షులు మాసి పోగు మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఉమ్మడి ప్రకాశం జిల్లా మాదిగల సమ్మేళన ఆత్మీయ సభ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి రావి నూతల కోటయ్య మాదిగ, దాసరి బాబురావు మాదిగ, బలసాని లక్ష్మయ్య మాదిగ, కేసారపు ఆదాం మాదిగ, గోచిపాతల చినబాబు మాదిగ, ఇంటూరి కిరణ్ మాదిగ, అంబటి సుబ్బారావు మాదిగ, వేశపోగు నాని మాదిగ, కుమ్మరి కుంట జకరయ్య మాదిగ, జీవయ్య మాదిగ, గోచిపోతల సుమన్ మాదిగ ఈ నెల 11వ తేదీన జరుగుతుందని తెలిపారు. ఈ ఆత్మీయ సభలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పాల్గొంటారని పేర్కొన్నారు.

## రోగులకు సంబంధించిన రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలి

ప్రసవ అంచనా తేదీ (ఈ.డి.డి), ఆశాల సమావేశం, కుటుంబ ప్రణాళిక రిజిస్టర్లను కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ విషయాలలో అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులకు ఆమె స్పష్టం చేశారు. గర్భిణులకు స్వయంగా వైద్యాధికారులే బిపి చెక్ చేయాలని కలెక్టర్ చెప్పారు. ఆసుపత్రిలో అందించే సేవలను డిస్ప్లే చేసేలా బోర్డు పెట్టాలని వైద్యులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట డిసిహెచ్ఎస్ సూరిబాబు, తహసిల్దార్ మధుసూదన్‌రావు, వైద్యాధికారులు శివపార్వతి, నవ్యారెడ్డి, తదితరులు ఉన్నారు.

## తమకు న్యాయం చేయండి

### ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌కు వినతి పత్రం అందించిన యూనియన్ సభ్యులు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 9)

యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాల ప్రహరి గోడకు ఆనుకుని గత 18 సంవత్సరాలుగా వివిధ రకాల పని వారు మెకానికులు , ఎలక్ట్రీషియన్ , చేతివృత్తి వారి బంకులు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారు, అయితే ప్రహరీ గోడ కట్టాలని వారిని వైద్యశాల అధికారులు తక్షణమే ఖాళీ చేయమని నోటీసులు ఇవ్వడంతో వారు ఎక్కడికి పోవాలని వారు వారి కుటుంబాలు రోడ్డున పడతాయని వారికి ప్రత్యామ్నాయం స్థలం చూపించాలని లేకపోతే అక్కడ 60 కుటుంబాలు రోడ్డున పడతాయని వారికి ఆటోనగర్‌లో స్థలం కేటాయించి వారిని ఆదుకోవాలని యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ గారిని కలిసి వినతిపత్రాన్ని అందించారు. ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ స్పందించి అధికారులతో మాట్లాడి వారికి తగు న్యాయం జరిగేలా చూస్తానని చెప్పారు. ఆటోనగర్ యూనియన్ సభ్యులందరూ పాల్గొన్నారు.





## సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించిన దాదా



(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 9)

కంభం పట్టణంలోని 54వ పోలింగ్ కేంద్రంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశానుసారం ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు సభ్యత్వ నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి అత్తర్ షేక్ హుస్సేన్ (దాదా) మాట్లాడుతూ కేవలం వంద రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకోవడం ద్వారా ఐదు లక్షల ప్రమాద బీమా అలాగే దురదృష్టవశాత్తు ఎవరైనా కార్యకర్త మరణిస్తే పదివేల రూపాయలు మట్టి ఖర్చుల నిమిత్తం ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే కార్యకర్తలకు సంబంధించిన పిల్లలు చదువుకుని ఉంటే ఎంపవర్మెంట్ ద్వారా వాళ్లకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు వచ్చే విధంగా కూడా చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఆరోగ్యానికి సంబంధించి ఆసుపత్రిలో చూపించుకుంటే రాయితీ వచ్చే విధంగా ప్రయోజనాలు ఉన్నాయి. కాబట్టి ఆసక్తి కలవారు అందరు సభ్యత్వాన్ని నమోదు చేసుకుని ఈ ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు

## ఘనంగా రెండవ రోజు లక్ష దీపోత్సవ వేడుకలు







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 9)

రెండో రోజు కార్తీక మాస లక్ష దీపోత్సవం ఘనంగా ప్రారంభమైంది. వేదమంత్రోచ్చారణల మధ్య జరిగిన విశేష రుద్రహోమం,ఆంజనేయస్వామికి ఆకుపూజ పూజల్లో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాల అందుకున్నారు. నెల్లూరు నగరంలోని వి.ఆర్.సి మైదానం వేదికగా నిర్వహిస్తున్న కార్తీక మాస లక్ష దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా రెండో రోజు ఉదయం విశేష రుద్రహోమం, ఆంజనేయస్వామివారికి ప్రత్యేక ఆకుపూజ నిర్వహించారు. తొలుత మైదానానికి వచ్చిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, వేమిరెడ్డి కోటారెడ్డికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గోపూజ నిర్వహించారు. అనంతరం యాగశాలలో వేద పడింతుల మంత్రోచ్ఛరణల మధ్య విశేష రుద్రహోమం నిర్వహించారు. అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రధాన వేదికపై ఏర్పాటు చేసిన ఆంజనేయస్వామి వారికి 108 దంపతులచే ప్రధాన అర్చకులు పవన్ శర్మ నేతృత్వంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి ,కోటారెడ్డి చేతుల మీదుగా ఆకుపూజ చేశారు. ఈ కార్యక్రమాల్లో కార్తీక మాస లక్ష దీపోత్సవ కమిటీ సభ్యులు భాస్కర్ శర్మ, ప్రభాకర్‌రావు, గంధం సునీల్, విజయసారధి, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ స్పెషల్ డ్రైవ్ ని సద్వినియోగం చేసుకోండి

### టిడిపి నాయకుడు ఖాదర్ వలి (చమన్)



(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 9)

కంభం పట్టణంలోని 53వ పోలింగ్ బూత్‌లో ఈనెల 9, 10 తారీకులలో జరిగే ఓటర్ స్పెషల్ డ్రైవ్ 18 సంవత్సరాలు నిండిన యువకులందరూ ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఓటు నమోదు చేసుకోవాలని, అలాగే ఓటర్ కార్డులో చేర్పులు మార్పులు ఏమైనా ఉంటే చేసుకోవచ్చునని ఈ సందర్భంగా టిడిపి నాయకుడు ఖాదర్ వలి (చమన్) తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యామతుల్లా, హదీ, సచివాలయ కార్యదర్శి షేక్ ఖాదర్ వలి, సచివాలయం సిబ్బంది, టిడిపి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం జగన్‌పై నీచమైన పోస్టులు పెడుతున్నారు

### టిడిపి సోషల్ మీడియాలో వికృత పోస్టులు పెడుతుందంటూ వైసీపీ నిరసన

### ఎస్పీ ఆఫీసులో వినతిపత్రం ఇచ్చిన వైసీపీ పార్టీ నాయకులు








(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 9)

వైసీపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై వారి కుటుంబ సభ్యులపై టిడిపి సోషల్ మీడియా చేస్తున్న వికృత పోస్టులకు నిరసనగా శనివారం ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌ను కలిసి వినతి పత్రం ఇవ్వడానికి ఎస్పీ ఆఫీస్‌కి వెళ్ళగా అక్కడ ఎస్పీ లేకపోవడంతో గేటు బయటే పోలీసులు అడ్డుకొని ఎస్పీ అందుబాటులో లేరు అని చెప్పి ఒంగోలు డిఎస్పీకి ఇవ్వమని అక్కడి పోలీసు అధికారులు చెప్పడం జరిగింది. వెంటనే మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎస్పీ లేకపోతే అక్కడ సిబ్బందికి అయినా వినతి పత్రం ఇచ్చి వెళ్తామని చెప్పడంతో గేటు బయట ఉన్న తాలూకా సిఐకి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత ఐదు సంవత్సరాలు సంక్షేమ పాలన అందించారని, ఎవరి మీద ఎటువంటి రాగ ద్వేషాలు లేకుండా పరిపాలన అందించారని అన్నారు. ఈ సందర్భంగా వెంకాయమ్మ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి భార్య భారతి మీద వారి కుటుంబ సభ్యుల మీద టీడీపీ సోషల్ మీడియాలో నీచమైన భాష ప్రయోగించి పోస్టులు పెడుతున్నారని, ఇలాంటి వారిని శిక్షించాలని కోరారు. కుటుంబ సభ్యులు మీద పోస్టులు పెడుతున్న టిడిపి అనుకూలమైన వారిని పోలీసులు వెంటనే అరెస్టు చేసి వారి మీద చర్యలు తీసుకోవాలని కోరారు. మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా టిడిపి సోషల్ మీడియా చేస్తున్న దుష్ప్రచారాన్ని నీచమైన సంస్కృతిని ఎండగడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని జిల్లాలలో ఎస్పీలకు వినతి పత్రాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని అందులో భాగంగా ఈరోజు ప్రకాశం జిల్లా ఎస్పీ ని కలవడానికి వచ్చామని, ఎస్పీ అందుబాటులో లేని కారణంగా అదనపు ఎస్పీని కలవడానికి ప్రయత్నిస్తే వారు కూడా అందుబాటులోకి రాలేదని అన్నారు. ఒక వైపు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రభుత్వ పరిపాలన మీద కామెంట్లు పెడుతున్నారని అక్రమ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ తిప్పుతున్నారని అన్నారు. టిడిపి అనుబంధంగా ఉన్న సోషల్ మీడియా వాళ్ళు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి మీద వారి కుటుంబం మీద లేనిపోనివి సభ్య సమాజం తలదించుకునే విధంగా నీచమైన భాషలో పోస్టులు పెడుతున్నారని వారి మీద లిఖితపూర్వకంగా ఈరోజు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చక రోజుకో విధంగా డైవర్షన్ పాలిటిక్స్‌తో ప్రజల దృష్టాన్ని మారుస్తూ ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టాలని దురుద్దేశంతో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని సోషల్ మీడియా వేదికంగా ప్రశ్నిస్తే వారిని భయంతో లను గురిచేసి అక్రమ అరెస్టులు చేసి భయాందోళనకు గురి చేస్తున్నారన్నారు. భవిష్యత్తులో ఏ ఒక్క సోషల్ మీడియా కార్యకర్త కూడా ప్రభుత్వ మీద ప్రభుత్వం చేస్తున్న విధానాల మీద ప్రశ్నించకుండా ఉండటం కోసం ప్రభుత్వం ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. కావున టిడిపి అనుకూలమైన సోషల్ మీడియా కార్యకర్తలు మా పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి మీద వారి కుటుంబ సభ్యుల మీద పోస్టులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో మాజీ పిడిసిసి బ్యాంక్ చైర్మన్ మాదాసి వెంకయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కారుమంచి విద్యార్థిని పై లైంగిక దాడి చేసిన ఎన్విరాన్మెంట్ టీచర్‌ను అరెస్టు చేయాలి

### దళిత విద్యార్థినిని విద్యామంత్రి లోకేష్ పరామర్శించాలి

### మూడు రోజులుగా కేసు కట్టకుండా ఆందోళన చేస్తేనే కేసులు కడతారా

### ఒంగోలు డిఎస్పీని ప్రశ్నించిన దళిత నేత నీలం నాగేంద్రరావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 9)

దళిత విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడ్డ కారుమంచి జెడ్పీ హైస్కూల్ ఎన్విరాన్మెంట్ టీచర్ను అరెస్టు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. శనివారం రిమ్స్లో ఉన్న విద్యార్థినిని, ఆమె తల్లిదండ్రులను పరామర్శించేందుకు వెళ్లిన నాగేంద్రను మాజీ విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, మాజీ పిడీసీసీ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, వేమూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి వరికూటి అశోక్ బాబులతోపాటు పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా తమను ఎందుకు అడ్డుకుంటున్నారని ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావును నాయకులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా నేరాలు జరుగుతూనే ఉంటాయనీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, దళితులపై జరుగుతున్న దాడులు, అత్యాచార ఘటనలపై కేసులు నమోదు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు అత్యుత్సాహం వల్లే ప్రజలకు ప్రభుత్వం పట్ల అసహనం పెరుగుతుందని నాగేంద్ర అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం అంటే ప్రజలని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం అంటే టిడిపి, బిజెపి, జనసేన పార్టీల తాలూకా అన్న భావనలోకి పబ్లిక్ సర్వెంట్స్ వచ్చేసారన్నారు. విద్యార్థిని తనపై ఎన్విరాన్మెంట్ సైన్స్ టీచర్ లైంగిక దాడి చేశారని చెప్తుంటే, టీచర్ పేరు చెప్పకపోవడంతో కేసు కట్టలేదని పోలీసులు చెప్పటం సిగ్గుచేటన్నారు. ఎక్కడైనా దోపిడీ జరిగితే, పోలీసులు కేసులు కట్టుకునేందుకు వీలుగా దొంగలు ఆధార్ కార్డులు, అడ్రస్ ప్రూఫ్ లు నేర స్థలంలో వదిలిపెట్టి పోతారా అని నాగేంద్ర పోలీసుల్ని ప్రశ్నించారు. భారతీయ నాగరిక సురక్ష సంహిత నాన్ కాగ్నిజబుల్ ఎఫెన్స్ అయితే మెజిస్ట్రేట్ పర్మిషన్ తీసుకొని, కాగ్నిజబుల్ ఎఫెన్స్ అయితే హెడ్ కానిస్టేబుల్ అయినా సెక్షన్ 173 (2) ప్రకారం కేసు నమోదు చేసి, బాధితులకు ఎఫ్ఐఆర్ ఇవ్వాలన్నారు. ముందు కేసు కట్టు, తర్వాత విచారించు, ఏది న్యాయమైతే అది చేయి, అంతేగాని కేసు పెట్టడానికే మీన మేషాలు, రాశి ఫలాలు చూస్తే ఎలా అని ప్రశ్నించారు. ఆందోళన చేస్తేనే కేసులు కడతారా అని నాగేంద్ర ప్రశ్నించారు. నేరాలు కట్టడి చేస్తే ఆగుతాయి గాని, కేసులు కట్టకుండా ఉంటే కాదని జిల్లా ఎస్పీ గుర్తించాలన్నారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ దళిత విద్యార్థిని పరామర్శించాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంటా సుబ్బారావు తదితరులు ఉన్నారు.

## కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో డెవోప్స్ (హాండ్స్ ఆన్ ఎక్స్పీరియన్స్) పై వర్క్ షాప్

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాలిటీ, నవంబర్ 9)




స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మేషన్ లర్నింగ్, ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ 4వ సంవత్సరపు విద్యార్థినీ, విద్యార్థులకు రెండు రోజుల పాటు డెవోప్స్ (హ్యాండ్సమ్ ఎక్స్పీరియన్స్) పై వర్క్ షాప్ నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ వర్క్ షాపునకు ప్రముఖ సాఫ్ట్వేర్ ఇంజనీర్స్ ప్రమోద్, కే శివప్రియ, జి శ్రీధర్ పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులకు గిట్టు,



అజూర్ డెవాప్స్, అజూర్ క్లౌడ్, టెర్రఫామ్, డాకర్, పై అవగాహన కల్పించారు. ఈ వర్క్ షాప్ లో కంప్యూటర్ సైన్స్ విభాగపు అధిపతి డాక్టర్ జెవి అనిల్ కుమార్, ఆర్టిఫిషల్ అండ్ మేషన్ లెర్నింగ్ అధిపతి ఏ. అమృతవల్లి, ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ అధిపతి డాక్టర్ ఏ రంగనాయకులు పాల్గొన్నారు. ఈ వర్క్ షాప్ లో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండవ మురళీకృష్ణకు పలువురు శుభాకాంక్షలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 9)

సిద్ధార్థ కరాటే అకాడమీ అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ ఇటీవల ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షుడుగా ఎన్నికైన సందర్భంగా వారి కార్యాలయంలో శుభాకాంక్షలు తెలియ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్మ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలా హనుమంతరావు సిద్ధార్థ అకాడమీ వ్యవస్థాపకులు నల్లూరి మోహనరావు, అకాడమీ ప్రధాన కార్యదర్శి మండవ సుబ్బారావు, మేకల మధుబాబు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా డాక్టర్ మొర్రి పిచ్చయ్య ఎంపిక

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, నవంబర్ 9)

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలి కొండ పల్లెలో హిందీ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న డాక్టర్ మొర్రి.పిచ్చయ్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేసింది. వీరు యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ స్థాపించి తద్వారా తన వార్షిక వేతనంలో 20 శాతం డబ్బులను పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధికి , పాఠశాల భౌతిక మౌలిక సదుపాయాలకు ఖర్చు చేస్తున్నారు. విద్యార్థులకు పోటీ పరీక్షల పట్ల అవగాహన కల్పించి జాతీయ స్థాయి పోటీ పరీక్షలను వ్రాపిస్తున్నారు. 40 మంది విద్యార్థులు జాతీయ ఉపకార వేతనానికి ఎంపిక కావడంలో ప్రధానపాత్ర పోషించారు. హిందీ సబ్జెక్టులో ఎస్.ఆర్.పి, డి.ఆర్.పీ, కాంప్లెక్స్ సెక్రటరీగా, హిందీ పాఠ్య పుస్తకాల రచయితగా, కొశ్చన్ పేపర్ సెట్టింగ్ కార్యక్రమంలో, రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులకు, సెమినార్, వర్క్ షాపులకు హాజరవుతున్నారు. గత 15 సంవత్సరాల నుంచి 10.వ తరగతి హిందీ విషయంలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నారు. విద్యార్థులకు అత్యాధునిక బోధన ఉపకరణాలను ఉపయోగించి విద్యాబోధన చేస్తున్నారు.

పాఠశాల విద్యార్థులకు సొంత నిధులతో రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు .ప్రభుత్వం అమలు చేయు కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పాల్గొంటున్నారు. మార్కాపురం డివిజనల్ బయోమెట్రిక్ నోడల్ ఆఫీసర్, ఈ హాజర్ మండల నోడల్ పర్సన్‌గా, ఐఎఫ్పీ నోడల్ పర్సన్ గా, డీ.సీ.ఆర్ నోడల్ పర్సన్ గా, వి.సి.ఆర్ నోడల్ పర్సన్‌గా, ఎన్ఎమ్ఎమ్ఎస్ నోడల్ టీచర్‌గా, మోటివేషనల్ స్పీకర్‌గా, మండల మానిటరింగ్ టీం లీడర్‌గా విధులు నిర్వర్తిస్తూ ఎంతోమంది



ఉపాధ్యాయులకు మార్గదర్శకులుగా ఉంటున్నారు. తన వృత్తి ధర్మాన్ని పాటిస్తూ సమాజ సేవ ,ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తున్నారు. ప్రత్యేకంగా బాలికల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు. పేరెంట్స్ కమిటీలో ఎక్స్- అఫిసియో మెంబర్‌గా ఉంటూ పాఠశాల అభివృద్ధిలో కమిటీ సభ్యులు క్రియాశీలకంగా పాల్గొనే విధంగా చూస్తున్నారు. రెడ్ క్రాస్ మెంబర్‌గా క్రియాశీలక పనులు చేస్తున్నారు. పాఠశాలలో స్కౌట్ అండ్ గైడ్ యూనిట్ స్థాపించి విద్యార్థులలో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక సేవా , సాంస్కృతిక అంశాల పట్ల పూర్తి అవగాహన కల్పిస్తున్నారు. వీరి దగ్గర శిక్షణ పొందిన విద్యార్థులు హిందీ ఉపాధ్యాయులుగా, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తులుగా పనిచేస్తున్నారు. వీరి సేవలు గుర్తించి జాతీయ, రాష్ట్రస్థాయి స్వచ్ఛంద సంస్థలు చాలా అవార్డులను ప్రధానం చేసింది.


తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్, ఆచార్య, విశ్వగురు, సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత సాఫల్య అవార్డు, మహాత్మా గాంధీ పీస్ అవార్డ్, భారత్ రాజశ్రీ, మహాత్మ జ్యోతిరావు పూలే అవార్డ్, గురు బ్రహ్మ అవార్డు, మదర్ థెరిసా సేవా పురస్కార్, ఆదర్శ ఉపాధ్యాయ, గౌరవ డాక్టరేట్, సర్వేపల్లి పురస్కార్, ఆంధ్ర సేవారత్న పురస్కార్ మొదలైన అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన డాక్టర్ మొర్రి పిచ్చయ్య మాట్లాడుతూ తాను రాచర్ల మండలంలోని యడవల్లి గ్రామంలో పాఠశాల విద్య అభ్యసించే సమయంలో ఆనాటి ఉపాధ్యాయుల నైతిక విలువలతో కూడిన విద్యాబోధనే తాను టీచరుగా, సామాజిక సేవకుడిగా తీర్చిదిద్దిదని, తన గురువులందరినీ గుర్తు చేసుకున్నారు. ఈ అవార్డుకు అప్లై చేయించి, మార్గదర్శకత్వం ఇచ్చినటువంటి తన సహోపాధ్యాయులకు, మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డు రావడం తనకు ఆనందాన్ని కలిగించిందని, తన బాధ్యతను పెంచిందన్నారు.

## మరోసారి నూడా చైర్మన్ పగ్గాలు శీనయ్య కే

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 9)

విధేయతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టం కట్టారు. మరోసారి నూడా చైర్మన్ పగ్గాలు శీనయ్య కే (కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి) బాధ్యతలు అప్పగించారు. అదే విధంగా ఏపీ స్టేట్ ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ పగ్గాలు ఆనం వెంకటరమణారెడ్డికి అప్పగించారు. ఇక పోలంరెడ్డికి పెద్ద పీఠం వేయగా, ఏపీ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ పగ్గాలు దినేష్‌రెడ్డికి అందజేశారు. ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ బోర్డు నెల్లూరు చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి (బిజెపి) కి అప్పజెప్పారు.









## హరిశ్చంద్ర పాత్ర నటనలో అమరజీవి మన డివి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 9)

శ్రీ వీరాంజనేయ నాట్యమండలి ఒంగోలు వారి ఆధ్వర్యంలో స్వర్గీయ డీవీ సుబ్బారావు (సత్య హరిశ్చంద్ర ఫేమ్)35వ వర్ధంతి కార్యక్రమాలు నేడు ఒంగోలులో నెల్లూరు బస్టాండ్ సెంటర్లో గల అయన విగ్రహం వద్ద ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడు శ్రీ వీరాంజనేయ నాట్యమండలి కార్యదర్శి మాక ఆంజనేయులు, మాట్లాడుతూ హరిచంద్ర పాత్ర ద్వారా తనకంటూ ఒక గుర్తింపును సాధించుకున్న ఒక గొప్ప నటుడు డివి సుబ్బారావుని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రంగభూమీ కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి అంగలకుర్తి ప్రసాద్, కోశాధికారి ధెనువకొండ సుబ్బయ్య, పౌరాణిక రంగస్థల నటులు యేసురత్నం, కట్ట వెంకటేశ్వర్లు, కనుమల రాఘవులు, మిట్నసల శాంతరావు, హార్మోని కళాకారుడు వెంకట రత్నం తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ శాండ్ పాలసీ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం

### ఉచిత ఇసుకపై బిల్డర్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు
### ఇచ్చిన మాటని తప్పకుండా అమలు చేస్తోన్న సీఎం చంద్రబాబు
### రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 9)

ఫ్రీ శాండ్ పాలసీపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, అందుకే బిల్డర్స్ అందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు నగరంలోని భగత్ సింగ్ కాలనీ, ధీనదయాళ్ నగర్ లలోని ఇసుక రీచ్‌లను ఆయన అధికారులు, టీడీపీ నాయకులతో కలిసి ఆకస్మికంగా పరిశీలించారు. ఉచిత ఇసుక విధానం పంపిణీ ఎలా జరుగుతుందోనని అధికారుల్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా ఎటువంటి చిన్నపొరపాట్లు లేకుండా చూడాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. ఫ్రీ సాండ్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, దీంతో బిల్డర్స్ అందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. దానికి కారణం ఫ్రీ సాండ్ చేయడమేనన్నారు. రాష్ట్రంలో ఖజానా ఖాళీ అయినా సరే...ఇచ్చిన మాట తప్పకుండా నెరవేరుస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందని తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమలు కూడా లేవని, అవి ఉంటేనే ప్రభుత్వానికి ట్యాక్స్ వస్తాయన్నారు. గత ప్రభుత్వంలో ఇవేమి జరగలేదని విమర్శించారు. సుదీర్ఘ అనుభవం కలిగిన సీఎం చంద్రబాబు అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన సూపర్స్ పథకాల్లో వన్ బై వన్ చేస్తూ వస్తున్నారన్నారు. ఉచిత ఇసుక పాలసీలో మరో రెండు రూపాయలు తగ్గించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ట్రాక్టర్ ఇసుక రూ. 900లకి వచ్చే విధంగా అన్ని విధాలా ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏదైతే చెప్పిందో నూటికి నూరుపాళ్లు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి పెరిగే వరకు ప్రజలందరూ కాస్త ఓపికగా ఉండాలని కోరారు. ఆర్థిక పరిస్థితి పెరిగితే...ఆటోమెటిక్‌గా రాష్ట్రం బాగుపడడంతోపాటు ప్రజలకి సంక్షేమ పథకాలు అందుతా యన్నారు. ఇతర రాష్ట్రాలకి మన ఇసుక పోయేందుకు లేదని ఇప్పటికే సీఎం చంద్రబాబు ఆదేశించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యా సంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డితోపాటు నగరాధ్యక్షుడు మామిడాల మధు, మాజీ జడ్పీటీసీ ముప్పాళ్ల విజేతరెడ్డి, టీడీపీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



## ప్రగతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు



(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, నవంబర్ 9)

మండలంలోని ఆరు జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు విద్యార్థిని, విద్యార్థులకు మండల స్థాయిలో ఆటల పోటీలు వరదయ్యపాలెం జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జడ్పీహెచ్ఎస్ వరదయ్యపాలెం ప్రధానోపాధ్యాయులు రమణయ్య మాట్లాడుతూ ప్రజా ప్రగతి ట్రస్ట్ వారు విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో కూడా రాణించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలియజేయడం జరిగింది. మండల కోఆర్డినేటర్ ఏ సుబ్రమణ్యం మాట్లాడుతూ విద్యార్థుల్లో శారీరక మానసికంగా విద్యార్థులు బలోపేతం చేయడం, విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను పెంపొందించే దిశగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పీఈటి మాస్టర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఆటల పోటీల్లో బాలురకు వాలీబాల్, బాలికలకు కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో వరదయ్యపాలెం, గోవర్ధనపురం విద్యార్థులు విన్నర్లుగా పాండూరు, బత్తలవలం విద్యార్థులు విన్నర్లుగా ఎంపిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎల్‌పి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ చెంచురామిరెడ్డి, మునిరాజ, వేణు, గంగయ్య, ఈశ్వరయ్య పిఈటి ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మండవ మురళీకృష్ణను సన్మానించిన విద్యార్థి జేఏసీ, దళిత బహుజన జాగృతి సభ్యులు

### కుల, మతాలకు అతీతంగా ప్రజలకు సేవలు అందించాలి
### రాయపాటి జగదీష్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 9)

ప్రకాశం కమ్మవారి సేవా సంఘం నూతన అధ్యక్షులుగా నియమితులైన ప్రముఖ పారిశ్రామికవేత్త మండవ మురళీకృష్ణను ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజన జేఏసీ, దళిత యువజన జాగృతి, బహుజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు, నిర్మల్ నగర్‌లోని ఆయన కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థి యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ ఆధ్వర్యంలో జేఏసీ సభ్యులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా సూర్య శ్రీ దివ్యంగులా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంతోమందికి సేవా చేస్తున్న వ్యక్తి మండవ మురళి కృష్ణ అని కొనియాడారు,కమ్మ వారి సేవా సంఘం ద్వారా అణగారిన వర్గాల వారికి కూడా చేయుతను అందించాలని కోరారు,నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ తన పై వుంచిన నమ్మకానికి పూర్తి న్యాయం చేస్తానని అన్నారు. కమ్మవారి సేవా సంఘం ద్వారా రానున్న రోజుల్లో మరెన్నో కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత యువజన జాగృతి రాష్ట్ర కోఆర్డినేటర్ రెబ్బవరపు ప్రేమ్ కుమార్, యువజన జాగృతి జిల్లా అధ్యక్షులు రాజీవ్, మాల మహానాడు నాయకులు బత్తుల సుబ్రమణ్యం, విద్యార్థి జేఏసీ అధ్యక్షులు కరుణాకర్, బాపట్ల జిల్లా అధ్యక్షులు దుడ్డు మార్క్, జెఏసి నాయకులు కార్తీక్ సూర్య, కృష్ణ, బూస్ట్, శ్రీనివాస్, లోకేష్, అశోక్, మండవ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపిక

### మైనంపాడు విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి అభినందనలు



(షణ్ముఖ వెలుగు, సంతనూతలపాడు, నవంబర్ 9)

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 3,4,5 తేదీలలో నెల్లూరు జిల్లాలో జరిగిన అండర్- 17 రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో ప్రకాశం జిల్లా బాలురు, బాలికల జట్లు తరఫున ప్రాతినిధ్యం వహించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైనంపాడు విద్యార్థులు టి.శృతి,కె.చరణ్ కుమార్ ప్రతిభ కనబరిచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు, ఎంపికైన క్రీడాకారుల్ని జిల్లా విద్యాశాఖ అధికారి అత్తోట కిరణ్ కుమార్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. హర్యానా రాష్ట్రంలో జరగనున్న జాతీయస్థాయి హాకీ ఛాంపియన్షిప్ నందు ప్రతిభ చూపాలని కోరారు. విద్యార్థులకు శిక్షణను ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు టి.రవి కుమార్ ను అభినందించారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు డివిఎల్ నరసింహారావు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం

వైసిపి నాయకులు, కార్యకర్తల పై
అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గం
నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్,
ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 9)**

నెల్లూరు డైకాస్ రోడ్డులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డితో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైసీపీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి నేతలు ఆంధ్రప్రదేశ్‌లో అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాదని రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ.. రాజ్యాంగ విలువలను అపహాస్యం చేస్తున్నారని అన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగంతో టిడిపి నేతలు.. ప్రజల కోసం పోరాడుతున్న వైసిపి నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ.. వేధింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలపై టిడిపి నేతలు పెడుతున్న అక్రమ కేసులను ప్రజలు గమనిస్తున్నారని.. వారికి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. అర్ధరాత్రి వైసీపీ కార్యకర్తల ఇళ్లల్లోకి చొరబడి అక్రమంగా అరెస్టు చేయడం.. చూస్తుంటే ఈ సమాజం ఎటు పోతుందోనన్న అభద్రతాభావంలోకి ప్రజలు వెళ్లిపోతున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీకి చెందినవారు ఇష్టా రాజ్యాంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతుంటే.. వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అధికార పార్టీ కి సంబంధించిన వారికి ఒక నీతి.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి చెందినవారికి మరో నీతి అమలు చేయడం సరికాదన్నారు. తెలుగుదేశం పార్టీ ఇలాంటి ధోరణినినే అవలంబిస్తే మాత్రం ప్రజలు శాశ్వతంగా ఆ పార్టీని దూరం పెడతారని తెలిపారు. నెల్లూరు జిల్లా విషయానికొస్తే జిల్లా ఎంతో శాంతియుతంగా ఉంటుందని అందరూ చెప్తారు. ఈ జిల్లాలో కూడా అధికారులు ఒక వైపునే పనిచేస్తుండడం సరికాదన్నారు. ఇదే ధోరణిలో అధికారులు వ్యవహరిస్తే ఎన్నికలు త్వరలోనే వస్తాయని, అప్పుడు వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత తప్పు చేసిన అధికారులు చట్టం నుంచి తప్పించుకోలేరని అన్నారు. ప్రభుత్వం తీరు మార్చుకొని ప్రజలు ఎవరికి వారు శాంతియుతంగా జీవించే పరిస్థితులు తీసుకురావాలని సూచించారు.

# ప్రాణాలను సైతం లెక్కచేయని ఎస్ఐ కె అంకమ్మ



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 9)**

మండల కేంద్రమైన ఉలవపాడు లో గత కొన్ని రోజులుగా మతిస్థిమ్మితం లేని వ్యక్తి గ్రామంలో తిరుగుతూ ఉన్నాడు. గ్రామంలో రోజు మాదిరిగా శనివారం కోనేరు వద్ద కూర్చుని ఉండగా ఒక్కసారిగా నీటిలో పడిపోయాడు. ఈ సంఘటన చూసిన స్థానికులు పోలీస్ వారికి సమాచారం అందించారు. తక్షణమే స్పందించిన ఉలవపాడు ఎస్ఐ కె అంకమ్మ సంఘటన స్థలానికి చేరుకొని ప్రాణాలు కాపాడాలనే ఉద్దేశంతో ఎస్ఐ నీటిలో దూకి 15 నిమిషాలు గాలించారు. ప్రయత్నం ఫలించలేదు. చివరకు వ్యక్తి మృతదేహం బయటికి తీశారు. వ్యక్తి ప్రాణాలు కాపాడలేక పోయామని విచారం వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విధులలో ప్రాణాలు కాపాడటమే ధ్యేయంగా పోలీసులు పని చేస్తారని ఆయన అన్నారు. స్థానికులు ఎస్ఐని అభినందించారు. అనంతరం మృతదేహాన్ని ఉలవపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# మాటిస్తున్నా.. కాపు భవన్‌లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా



మంత్రి పొంగూరు నారాయణ హమీ
టీడీపీ హయాంలోనే కాపు భవన్ ను స్థల సేకరణ చేశాం
భవన్ నిర్మాణానికి ప్రభుత్వం 50 లక్షలు నిధులు విడుదల చేసింది
తన కుమార్తెలు వారి స్వంత ఆదాయంలో
కోటి రూపాయలు ఈ భవనానికి విరాళంగా ఇచ్చారు
కాపు భవన్‌లో కొంత స్థలాన్ని ఆక్రమించినట్లు తన దృష్టికి వచ్చింది
కబ్జాకు గురైన స్థలాన్నితిరిగి కాపు భవన్‌కు అప్పగిస్తాం
ఆక్రమించిన వారిని ఇబ్బంది పెట్టకుండా టిడ్కో గృహాల్లో ఇళ్లు ఇస్తా
బీసీ భవన్‌ను కూడా పరిశీలించి పనులు పూర్తి చేస్తాం



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 9)**



వైసీపీ ప్రభుత్వం 10లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసి..ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని మంత్రి పొంగూరు నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు.. సమర్ధవంతమైన సీఎంగా ఉన్న చంద్రబాబునాయుడు ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నారని వ్యాఖ్యానించారు.. ఇరగాళలమ్మ ఆలయ సమీపంలో ఉన్న కాపు భవన్ ను కాపునేతలతో కలిసి ఆయన పరిశీలించారు.. కాపు భవన్ లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. వారి వద్ద నుంచి వినతి పత్రం స్వీకరించారు.. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.. తాను మంత్రిగా ఉన్న సమయంలో కాపు భవన్ కు స్థలాన్ని సేకరించి.. 50లక్షల నిధులు విడుదల చేయించానన్నారు.. అనంతరం తన కుమార్తెలు వారి స్వంత డబ్బులు కోటి రూపాయలు విరాళంగా ఇచ్చారని గుర్తు చేశారు.. గత ప్రభుత్వం కాపు భవన్ ను నిర్లక్ష్యం చేసిందన్న ఆయన.. స్థలాన్ని కొందరు కబ్జా చేసినట్లు తన దృష్టికి వచ్చిందన్నారు.. సర్వే చేసి.. కాపు భవన్ స్థలాన్ని తిరిగి ఇప్పిస్తామన్నారు. కబ్జా చేసిన వారికి టిడ్కో గృహాల్లో ఇళ్లు ఇస్తామన్నారు.. ప్రభుత్వ ఖజానా ఖాళీగా ఉన్నా.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు మంత్రి నారాయణ అన్నారు.. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నామని.. యువత భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని పరిశ్రమలను కూడా నెలకొల్పుతామన్నారు. ప్రారంభ దశలోనే ఆగిపోయిన బీసీ భవన్ ను కూడా పరిశీలించి.. పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల జియం విజయభాస్కర్‌రెడ్డితో పాటు మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, కాపు నేతలు, జనసేన నేతలు పాల్గొన్నారు.

# మంత్రి నారాయణకు కృతజ్ఞతలు తెలిపిన కోటంరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 9)**

టీడీపీ రాష్ట ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డికి నామినెటెడ్ పదవి దక్కింది. నుడా చైర్మన్‌గా ఆయన్ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో మంత్రి పొంగూరు నారాయణను క్యాంపు కార్యాలయంలో కోటంరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి నారాయణకు శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సత్కరించారు. నారాయణ సహకారం వల్లే తనకు పదవి వచ్చిందని కోటంరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ పార్టీలో ప్రాధాన్యత ఉంటుందని మంత్రి నారాయణ వెల్లడించారు.





# కంభం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన సీఐ

**(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 9)**

జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు కంభం సీఐ కే మల్లికార్జునరావు శనివారం కంభం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, కేసు డైరీలు, రిజిస్టర్లు అన్నీ సరిగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క పనితీరును అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులన్నీ త్వరగా పూర్తి చేయాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.




# నాలుగో తరగతి విద్యార్థిని పై అత్యాచారం చేసిన దోషులను వెంటనే శిక్షించాలి

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 9)**



టంగుటూరు మండలం కారుమంచి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న 10 సంవత్సరాల పేద వ్యవసాయ కూలీల బిడ్డ దళిత బాలికపై, గత మూడు రోజుల క్రితం మధ్యాహ్న భోజన సమయంలో క్లాస్ రూంలోనే అత్యాచారం చేసిన ఉపాధ్యాయుని వెంటనే అరెస్టు చేయాలని, అతని విధుల నుంచి శాశ్వతంగా తప్పించాలని ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా డిమాండ్ చేశారు. శనివారం ఒంగోలు రిమ్స్ ఆస్పత్రిలో వైద్య పరిశ్రమలకు వచ్చిన బాలిక తల్లిదండ్రులు, బంధువులతో మాట్లాడి అనంతరం పాత్రికేయులతో మాట్లాడారు. అభం శుభం తెలియని చిన్నారి పసిబిడ్డను పైశాచికంగా రక్తం శ్రావం వచ్చే విధంగా బలాత్కరించడం దుర్మార్గమైన చర్య అని ఆయన మండిపడ్డారు. బాలికను పరామర్శించడానికి కూడా పోలీసులు అనుమతించక పోవడం సమంజసం కాదన్నారు. ఇది వ్యక్తి స్వేచ్ఛని హరించడమేనని ఘటన జరిగి మూడు రోజులైనా కేసు నమోదు చేయక పోవడం పోలీసుల అలసత్వానికి, రాజకీయ జోక్యానికి నిదర్శనమని సైదా అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ చిలక అనిల్ కుమార్ మాట్లాడుతూ దళిత బాలిక మీద అత్యాచారం చేస్తే పోలీసులు విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం తగదని, ఆ కుటుంబానికి న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున మాట్లాడుతూ దోషులను వెంటనే శిక్షించాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్వహిస్తామని బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వద్దండి తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మనం ప్రసన్న రాజు, మాజీ అధికార ప్రతినిధి బొద్దు సతీష్ లు మాట్లాడుతూ అన్యం, పుణ్యం ఎరగని చిన్నారి బాలికపై విద్యాబుద్ధులు నేర్పవలసిన ఉపాధ్యాయుడే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం హేయమైన చర్యని వారు అన్నారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్ ను ఆయన కార్యాలయంలో కలిసి ఈ ఘటనకు బాధ్యులైన ఉపాధ్యాయుడుపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. వెంటనే ఈ ఘటనకు బాధ్యులపై చర్యలు తీసుకొని పక్షంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పయనం మధు, సతీష్, ప్రసాద్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# సర్వం శివమయం.. కార్తిక దీప కమనీయం



## రెండో రోజు కార్తీక మాస లక్ష దీపోత్సవానికి పోటెత్తిన భక్తులు
## కిటకిటలాడిన వి.ఆర్.సి మైదానం
## వైభవంగా సాగిన లక్ష దీపోత్సవ కార్యక్రమం
## వేడుకగా జరిగిన శ్రీ బాల రామ తులసీదళార్చన
## కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగూరు నారాయణ గారు
## అనుగ్రహ భాషణం అందించిన శ్రీ రామానంద భారతి స్వామి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 9)

వి.ఆర్.సి మైదానం కిటకిటలాడింది. ఆద్యంతం భక్తిభావంతో పులకించింది. రెండో రోజు సాయంత్రం అత్యంత వైభవంగా కార్తీక మాస లక్ష దీపోత్సవం సాగింది. ప్రధాన వేదికపై ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చిన్నారులు తమ నృత్యాలతో సభా ప్రాంగణంలో ఆధ్యాత్మికతను పెంపొందించారు. ముందుగా వి.ఆర్. సి మైదానానికి చేరుకున్న శ్రీ సౌభాగ్య భువనేశ్వరీపీఠం విశాఖపట్నం పీఠాధిపతులు పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ రామానందభారతీ స్వామివారికి, పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారికి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గారికి, వేమిరెడ్డి కోటారెడ్డి గారికి కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో అపూర్వ స్వాగతం పలికారు. ముందుగా ఈ సందర్భంగా ఆకాశ దీపాన్ని వెలిగించారు. త్రయంబకేశ్వర్ స్వామివారికి అభిషేకం చేశారు. అనంతరం అయోధ్య బాల రాముడికి లక్ష మల్లెలు, లక్ష తులసీదళాలతో అర్చనాభిషేకాలు చేశారు. బాల రాముడిని ముగ్ధమనోహరంగా అలంకరించారు. అనంతరం ప్రధాన వేదికపై నుంచి శ్రీ రామానందభారతి స్వామి వారు తమ అనుగ్రహ భాషణం అందించారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లాంటి ఆధ్యాత్మిక సంకల్పం నలుగురికి సహాయ పడాలనే దాతృత్వ స్వభావం గల వ్యక్తులు చాలా అరుదుగా వుంటారన్నారు సౌభాగ్య భువనేశ్వరి పీఠాధిపతి శ్రీ రామానంద భారతీ స్వామి గారు. కార్తీక మాసం శివ కేశవులను ప్రసన్నం చేసుకునే పవిత్ర మాసమని పూర్వజన్మ సుకృతంతోనే కార్తీకదీపాలను పెట్టగలమన్నారు. కార్తీక మాసంలో ఉసిరి చెట్టు కింద దీపం పెడతే ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. మంచి సంకల్పంతో సత్కార్యాలు చేస్తే పాప ప్రాయశ్చితం చేసుకోవడానికి కార్తీక మాసం ఓ సువర్ణవకాశమన్నారు. మానవ శరీరం ధరించినందుకు మంచి చేయాలి.. మంచి కోసం పాటుపడాలని స్వామి వారు భక్త జనానికి హితోపదేశం చేశారు. దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ బాల రాముడిని, త్రయంబకేశ్వర్ స్వామివార్లను దర్శించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 9 సంవత్సాలుగా కార్తిక మాస లక్ష దీపోత్సవం నిర్వహించడం చాలా గొప్ప విషయమన్నారు. కార్తిక మాస విశిష్టతను ప్రజల వద్దకు చేర్చడం వేమిరెడ్డి దంపతులకే దక్కిందన్నారు. ఇలాంటి గొప్ప పనులు చేయాలంటే సంకల్పం కావాలని, మంచి సంకల్పం ఉన్న వ్యక్తులు వేమిరెడ్డి దంపతులని అన్నారు. ఇంత భారీస్థాయిలో కార్తిక దీపోత్సవం చేయడం శుభపరిణామన్నారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలందరికి భగవంతుడి ఆశీసులు అందాలని ఆకాంక్షించారు. వేమిరెడ్డి దంపతులు మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రెండో రోజు భక్తులు భారీగా తరలిరావడంతో నెల్లూరు వి.ఆర్.సి మైదానం భక్తులతో కిక్కిరిసిపోయింది. భక్తులు కార్తీక దీపాలు వెలిగించారు. 25 అడుగుల ఎత్తులో ఆకాశం దీపం వెలిగించడం సరికొత్త శోభను తెచ్చిపెట్టింది. దీపాలు వెలిగించిన భక్తులు బాల రాముడిని, త్రయంబకేశ్వర్ స్వామిని దర్శించుకున్నారు. మహా శివలింగానికి జలాభిషేకం చేశారు. మైదానంలో ఏర్పాటు చేసిన వసతులపై భక్తులు హర్షం వ్యక్తం చేశారు. దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# వైద్యశాల అభివృద్ధికి రూ.50వేలు విరాళం అందజేత

## మువ్వా రంగ సాయి బ్రదర్స్‌ను అభినందించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, నవంబర్ 9)

ప్రభుత్వ వైద్యశాలను అభివృద్ధి చేసి పేదలకు సాయపడాలన్న ధ్యేయంతో కృషి చేస్తున్న కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అభినందనీయుడని టిడిపి రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి మువ్వా రంగ సాయి యాదవ్ అన్నారు. మండలంలోని ఉమ్మనపల్లి గ్రామపంచాయతీ కొత్తూరు గ్రామానికి చెందిన టిడిపి రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి మువ్వా రంగసాయి యాదవ్, మువ్వా రంగ, నందనవనం మాజీ ఎంపీటీసీ పెన్నా గురవయ్యలు కలిసి ఆర్అండ్‌డి ఇన్స్టిట్యూట్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ తరుపున ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కొరకు 50 వేల రూపాయలు నగదును శనివారం కనిగిరిలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ వైద్యశాల అభివృద్ధి కోసం పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని ముందుకు వచ్చి సహాయం అందించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఇంకా దాతలు ముందుకు వచ్చి వైద్యశాల అభివృద్ధికి సహకారాలు అందించి మౌలికవసతుల అభివృద్ధికి తోడ్పడాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, గాయం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అవసరమైన వారికి తక్షణం ఉచిత న్యాయ సాయం

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే శ్యాంబాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 9)

ఆర్థిక అసమానతల వల్ల గాని సామాజిక వ్యత్యాసాలు వల్ల గాని లింగ అసమాన చేతగాని ఎవరు న్యాయానికి దూరంగా ఉండకూడదు అనే ఉద్దేశంతో జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సంస్థ పరిధిలో పనిచేసే రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థలు జిల్లా న్యాయ సేవాధికారం మండల న్యాయ సేవ అధికార కమిటీలు అర్హులైన ప్రతి ఒక్కరికి ఉచితంగా న్యాయ సహాయం చేస్తాయని, సంవత్సరాదాయం మూడు లక్షల రూపాయల లోపు కలిగిన ప్రతి ఒక్కరికి, ఆదాయంతో సంబంధం లేకుండా ప్రతి మహిళకు, షెడ్యూల్ కులాల వారికి , షెడ్యూల్ జాతుల వారికి ప్రకృతి వైపరీత్యాలు గురైన వారికి మానసిక వికలాంగులకు, విచారణలో ఉన్న ఖైదీలకు, చిన్నపిల్లలకు యాచక వృత్తిలో ఉన్న వారికి వారి అవసరాల రీత్యా ఉచితంగా న్యాయ సహాయం చేసి న్యాయవాది నియమించడం జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జి కే. శ్యాంబాబు అన్నారు. రెండవ శనివారం ఒంగోలు పట్టణంలోని జిల్లా జైల్లో నిర్వహించిన జాతీయ న్యాయ సేవాధికార దినోత్సవం సందర్భంగా ఖైదీలతో మాట్లాడి అవసరమైన వారికి తక్షణం ఉచిత న్యాయ సహాయం ఏర్పాట్లు చేశారు. అక్కడ ఖైదీలకు అందుతున్న ఆహార పదార్థాల నాణ్యత , వసతి ఏర్పాట్లు పరిశీలించి మరింత మెరుగైన ఏర్పాట్ల కోసం జైలు అధికారులకు తగిన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జైలు అధికారులు వి. రమేష్,, ఎం శ్రీనివాసరావు, జిల్లా జైలు వైద్యాధికారి డాక్టర్ బ్రహ్మ తేజ జైల్ శాఖ సిబ్బంది,ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు జి.రవిశంకర్, పి. వీరరాఘవులు పాల్గొన్నారు.

# మంత్రి నారాయణ పనితీరుకి నిదర్శనం

## 24 గంటల్లోనే సమస్యకు పరిష్కారం
## పూడిక తీత పనులను డ్రోన్ కెమెరాలతో చిత్రీకరించాలి
## రెండు రోజుల్లో టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తాం
## కలెక్టర్‌తో కలిసి ఇరిగేషన్, విద్యుత్‌శాఖల పై సమీక్షించిన మంత్రి నారాయణ

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 9)



ఇరిగేషన్ కాలువల్లో పూడికతీత పనులను డ్రోన్ కెమెరాతో చిత్రీకరించవలసిందిగా సంబంధిత అధికారులను రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశించారు. శనివారం నెల్లూరు కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో జిల్లా కలెక్టర్ ఆనంద్‌తో కలసి ఇరిగేషన్, విద్యుత్ శాఖలపై మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ, ఇరిగేషన్ కాలువల్లో పూడికతీత పనులకు ఇప్పటికే 50 కోట్ల నిధులు మంజూరయ్యాయని, రెండు రోజుల్లో టెండర్లు పూర్తిచేసి పనులు ప్రారంభిస్తామన్నారు. పనులు ప్రారంభించే ముందే డ్రోన్ కెమెరాతో వీడియో చిత్రీకరణ చేయవలసిందిగాను, అదేవిధంగా పనులు పూర్తయ్యాక మరల డ్రోన్ కెమెరాతో చిత్రీకరించవలసిందిగా సూచించారు. ఈ విధంగా అనవసర ఆరోపణలకు తావు లేకుండా పనిచేస్తామన్నారు. అలాగే తమ ప్రభుత్వం పూర్తి పారదర్శకంగా పనిచేస్తున్నదనటానికి డ్రోన్స్ కెమెరాలను వినియోగించడమే నిదర్శనమన్నారు. భవిష్యత్తులో అన్ని పనులకు డ్రోన్ కెమెరాలను ఉపయోగిస్తే నాణ్యత పెరుగుతుందని ముఖ్యమంత్రి తరచూ చెబుతారన్నారు.

**మంత్రి నారాయణ మార్కు పనితీరుకు నిదర్శనం...**

**24 గంటల్లోనే సమస్యకు పరిష్కారం**

నిన్నటి ఐఏబి సమావేశంలో రైతులు, రైతు సంఘాల నాయకులు రైతులకు విద్యుత్తు 7 గంటలు మాత్రమే అందిస్తున్నారని, అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయాయని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాలను పరిశీలించిన మంత్రి నారాయణ జిల్లా కలెక్టర్ తో కలసి ఇరిగేషన్, విద్యుత్ అధికారులతో సమావేశమై కూలంకషంగా చర్చించారు. సమస్య పరిష్కారం కోసం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తోను, సెక్రటరీ విజయానంద్ తోను సమావేశం నుండే ఫోన్ ద్వారా విపులీకరించారు. వెనువెంటనే రేపటి నుండి రైతులకు 9 గంటల విద్యుత్తుకు, అలాగే 200 ట్రాన్స్ఫార్మర్లు జిల్లాకి కేటాయించుటకు మంత్రి రవికుమార్‌ను ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యుత్‌శాఖ ఎస్ఈ విజయన్, తెలుగు గంగ ప్రాజెక్టు ఎస్ఈ వెంకట రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నల్లమడగలలో దండోరా జెండా ఎగురవేయడానికి సిద్ధపడుతున్న గ్రామస్తులు



(షణ్ముఖ వెలుగు, సీఎస్‌పురం, నవంబర్ 9)

మండలంలోని నల్లమడగల గ్రామస్తులు నవంబర్ 11న మందకృష్ణ మాదిగ మన ఒంగోలు పట్టణానికి రాబోతున్నారు. మీరందరూ సిద్ధపడి రావాలని , గత వారం కోరగా వారు ఏకంగా దండోరా జెండాను సిద్ధపరిచి జెండా ఎగరేసుకొని వర్గీకరణ విజయ సారధి ఘనంగా స్వాగతం పలకటానికి విజయోత్సవ సభకు వస్తున్నామని వారన్నారు. వారికి మందకృష్ణ మాదిగ తరఫున సామాజిక ఉద్యమ నమస్కారాలు తెలియజేసిన కనిగిరి నియోజకవర్గం ఎంఆర్పిఎస్ కో ఇన్చార్జ్ జేపి రాజు మాదిగ, సిఎస్‌పురం మండల అధ్యక్షులు బలబద్ర శీను మాదిగ, ఎం ఎస్ పి నాయకులు నేదరపల్లి బెంజిమెన్ మాదిగ, సామాజిక ఉద్యమ నమస్కారాలు గ్రామ సర్పంచి సూరిపోగు ఆంటోనీ, సూరి పోగు చెన్నయ్య, సూరిబాబు గురవయ్య, రాజయ్య, ప్రశాంతు ,రాజేషు, ప్రసంగి, జి చిట్టి, శేఖర్, కొండయ్య, ఇల్లారి ప్రసాద్, ఆశీర్వాదం, గ్రామస్తులు అందరికీ మందకృష్ణ మాదిగ తరఫున సామాజిక ఉద్యమ నమస్కారాలు తెలిపారు.



# సమ సమాజ స్థాపన కోసం అమరవీరుల స్ఫూర్తితో పోరాడాలి

## – సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ – రాష్ట్ర కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 9)

దేశంలో ఫాసిజం పెరుగుతున్న వేళ చీలికలకు గురై ఉన్న విప్లవోద్యమం ఐక్యం కావాల్సిన అవసరం ఉందని సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. అమరుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 40 వ వర్ధంతి సందర్భంగా శనివారం నాడు ఒంగోలులోని మాదాల నారాయణస్వామి భవన్లో జరిగిన సభలో ఆయన ముఖ్య వక్త పాల్గొని ప్రసంగించారు. దేశంలో కొనసాగుతున్న అసమాన వ్యవస్థ స్థానంలో సమ సమాజ స్థాపన చేయాలని వందలాదిమంది విప్లవ వీరులు నేల కొరిగారని వారి ఆశయాలు సాధించాలని సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి చిట్టి పాటి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మోడీ అధికారానికి వచ్చిన తర్వాత భారత ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందన్నారు. ప్రపంచంలోనే అగ్రగామిగా భారత్ వెలిగిపోతుందని గొప్పలు చెప్పుకుంటున్న కాలంలో పెరుగుతున్న నిరుద్యోగం,వేతనాలు పెరుగుదల లేకపోవడం,ప్రజలు కొనుగోలు శక్తి క్షీణింప చేయడం దేనికి సంకేతమని ప్రశ్నించాడు. మోడీ అధికారంకు వచ్చిన తర్వాత ఆహారపు వస్తువుల ధరలు 9.1 శాతానికి పెరిగాయి భారతదేశంలో అత్యధికులు తమ ఆదాయంలో సగభాగం ఆహారాంపైనే ఖర్చు పెడుతున్నారని గుర్తు చేశారు. మోడీ అధికారానికి వచ్చిన తర్వాత ఒకే దేశం ఒకే ఎన్నిక పేరుతో జమిలి ఎన్నికలను తీసుకొస్తామని చెప్పడం రాష్ట్రాల హక్కులను హరించడమేనన్నారు. దేశాన్ని నియంతృత్వం వైపు నడపడమేనని అన్నారు. బలమైన కేంద్రం పేరుతో రాష్ట్రాల హక్కులను హరిస్తున్నారని ఈ సభలో విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారానికి వచ్చిన తర్వాత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. ట్రూ అప్ చార్జీల పేరిట వినియోగదారి నుంచి 672 కోట్లు అదనపు బిల్లులు వసూలు చేయటం దుర్మార్గ చర్య అన్నారు.రాష్ట్రంలో నిత్యం బాలికలపై,మహిళలపై అత్యాచారాలు హత్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలపై అన్ని పార్టీలు సమైక్యంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ సభకు సీపీఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సి.ఎస్.సాగర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి బి పద్మ, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు చొప్పర జాలన్న, పిడిఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. సభలో అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com